# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

ఆదివారం 12, అక్టోబర్ 2025 | 16 పేజీలు




16వ పేజీలో...

## అభివృద్ధి పై తగ్గేది లేదు

రాష్ట్రంలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లకు రూ.22,500 కోట్లు మంజూరు

రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

# నోరుమెదపని.. రాజకీయం



**బరితెగిస్తున్న ఇసుక రైజింగ్ కాంట్రాక్టర్లు**

**ఇసుకరవాణాకు శాశ్వత పరిష్కారం ఎక్కడ..?**

**రైజింగ్ కాంట్రాక్టర్లతో పోలీస్ సహవాసం ఇంకెంతకాలం..?**

**ప్రశ్నించినవారిపై ఏకంగా పోలీస్‌స్టేషన్‌లోనే దాడులు**

**తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఇసుకక్వారీల సమీపగ్రామాల ప్రజలు**

పినపాకనియోజకవర్గం, ప్రభాతవార్త, అక్టోబర్11 : నిర్మాణరంగంలో కీలకపాత్ర పోషించే ఇసుక రాష్ట్రానికి సమకూరే ఆర్థిక వనరుల్లో ప్రధానభాగంగా ఉండడంతో ఇసుకరవాణాకు ప్రభుత్వ విధానాల్లో ప్రాధాన్యతనిస్తూ గోదావరి నుంచి అత్యధికంగా ఇసుకరవాణా చేసేందుకు ప్రభుత్వం అనుమతులు ఇస్తుంది. ప్రభుత్వ ఆధాయంతో పాటు అనధికారికంగా ఇసుక తోలకాల ద్వారా రైజింగ్ కాంట్రాక్టర్లు రెండింతల ఆధాయం సంపాదించుకునేలా అక్రమాలు కొనసాగుతున్నాయి. ఇసుక కాంట్రాక్టర్‌గా అవతారం ఎత్తడమంటేనే అన్నింటికి తెగింపు, పెట్టుబడులకు భారీ నిధులు కేటాయించగలిగిన వ్యక్తులను మాత్రమే గుర్తించి అడ్డదారిలో ప్రభుత్వాలు చేసుకుంటున్న ఒప్పందాలు ఇసుక క్వారీల సమీప గ్రామాల ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి.

భౌతికదాడులు కూడా సర్వసాధారణంగా జరిగే పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఇసుక కాంట్రాక్టరు అంటే ప్రభుత్వ భాగస్వామి అన్నరీతిన ప్రభుత్వ అధికారులు కూడా వారికి దాసోహంగా మారి తమ అధికారాలు వారికి తాకట్టుపెట్టేస్తున్నారు. ఈక్రమంలోనే అనేక అసాంఘీక ఘటనలు ర్యాంపుల వద్ద, రహదారాలపై, ప్రభుత్వ కార్యాలయాల్లోనూ చోటుచేసుకుంటున్నాయి. ఇందులో భాగంగానే ఇటీవల తమ సమస్యను ప్రశ్నించిన ఓరైతుపై ఏకంగా రైజింగ్ ఇసుక కాంట్రాక్టర్ భౌతికదాడికి పాల్పడి ఎంచక్కా

2వ పేజీలో...



16 లో..

# అటవీ శాఖ నీడలో.. రంపాల మోత

**గుండెపుడి బీట్ కాకర్ల ప్రాంతంలో...**

**నేలకొరుగుతున్న ఎన్నో ఏళ్ల నాటి చెట్లు**

**లారీల్లో హైదరాబాద్‌కు అక్రమంగా తరలుతున్న కలప**

జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 11: అడవిలోకి అడుగు పెట్టాలంటే.. అటవీశాఖ పేరు చెబితేనే ఒకప్పుడు దొంగలు భయపడేవారు. అనుమతి లేకుండా అడవిలోకి ప్రవేశించే వారికి ఆ శాఖ ఒకప్పుడు వణుకు పుట్టించేది. నిన్న మొన్నటిదాకా ఏ చెట్టు నరకాలన్నా





## రూ.1.11కోట్ల విలువ చేసే 222 కిలోల గంజాయి పట్టివేత

2వ పేజీలో...

6వ పేజీలో...

## లక్షల ఏళ్ల నాటి ఏనుగు అవశేషాలతో ప్రత్యేక పెవిలియన్

హైదరాబాద్ మ్యూజియంలో సింగరేణి పెవిలియన్ ప్రారంభం



## నోరుమెదపని రాజకీయం

(మొదటి పేజీ తరువాయి..)

పోలీస్‌శాఖను ఆఘటనలో భాగస్వామ్యం చేసిపారేశాడు. అతిసహవాసంతో తమదికాని సమస్యలో వేలు పెట్టిన పోలీస్‌శాఖకు అసలు ఘటన పక్కకుపోయి కొసరుఘటన వారికి అంటుకోవడంతో కక్కలేక, మింగలేక అధికారం పోగొట్టుకునే పరిస్థితులకు చేరువయ్యారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో సంచలనం సృష్టించిన ఇసుక కాంట్రాక్టర్ దాడిఘటన మూలంగా అధికార పక్షానికి తలవంపులు వస్తున్నప్పటికీ ప్రతిపక్షాలు దానిని తమకు అనుకూలంగా మార్చుకోవడంలో కొద్దిగా విఫలమయ్యారనే చెప్పాలి. ఏ సమస్య మూలంగా రైతుపై దాడి జరిగిందో అన్న విషయాన్ని పక్కనపెట్టి, ప్రజా సమస్యను పాతరేసి ఇసుక ర్యాంపుల దందాకు రాజకీయ రంగుపులుముతున్నారు. గడిచిన నాలుగు నెలలుగా ఐదు గ్రామాల ప్రజలు ఇంట్లో నుంచి వీధిలోకి రావలంటేనే ప్రాణాలు అరచేత పట్టుకుని బయటకువచ్చే పరిస్థితులు అనుభవిస్తుంటే ఒక్క నాడు కూడా స్పందించని రాజకీయం ఒక్కసారిగా రైజింగ్ కాంట్రాక్టర్ ఓ రైతుపై దాడి చేయగానే ఆ సంఘటనను కాస్తా తమకు అనుకూలంగా అధికార పక్షంపై తమ ఆక్రోశాన్ని వెల్లగక్కేందుకు అవకాశంగా, ఆసరాగా తీసుకుని ప్రకటనల మీద ప్రకటనలు చేస్తూ సంఘటనకు ప్రధాన కారణమైన ఇసుక లారీల రవాణాపై కాక రైతుపై దాడి జరిగిన ప్రదేశాన్ని ప్రామాణికంగా తీసుకుని మణుగూరులో జరుగుతన్న పరిణామాలు స్థానిక ప్రజలను నివ్వెర పోయేలా చేస్తున్నాయి. మణుగూరు మండలం, మున్సిపాలిటీ పరిధిలో నాలుగు గ్రామాల్లో నివశిస్తున్న అనేక మంది బడుగు, బలహీన వర్గాలు, ఆదివాసీ గిరిజన, సామాజిక వర్గాలకు చెందిన వందలాది కుటుంభాలకు ప్రధాన రవాణ వ్యవస్తగా ఉన్న మణుగూరు- చినరావిగూడెం ఆర్అండ్‌బీ రహాదారిపై ఇసుక లారీలు సృష్టిస్తున్న స్వైరవిహారం మూలంగా అత్యవసర వైద్య సేవలకు కూడా అవకాశంలేని పరిస్థితులు కల్పించిన ఇసుక వ్యాపారులపై నోరుమెదపని రాజకీయాలు గట్టిగా నోరుతెరిచి రైతుపై దాకి తెగబడిన కాంట్రాక్టర్ బాగోతం మీద దృష్టంతా పెట్టడం ఆశ్చరం కల్గిస్తుందని కమలాపురం, చినరావిగూడె, కట్టుమల్లారం, ఉడతానేని నగర్ వాసులు ఆవేధన వ్యకతనం చేస్తున్నారు. గడిచిన 3, 4 నెలల్లో వారంలో రెండు రోజలు కూడా తమ గ్రామాలకు చెందిన బడీడు పిల్లలు, ఉన్నత విద్యను అభ్యసించాల్సిన కళాశాలల విద్యార్థులు బడికి వెళ్లాలన్నా, కళాశాలలకు వెళ్లాలన్నా దారికూడా లేక ఇసుక లారీలకు భయపడి ఇండ్లకే పరిమితమయ్యారన్న సత్యాన్ని వార్తా పత్రికలు, మీడియా సంస్థలు సవివరంగా వార్తలు రాయడం, వీడియోలతో సహా ప్రసారాలు చేసినా ఒక్కనాడు కూడా సమస్యను ఖండిస్తూ ఏ రాజకీయపార్టీ కూడా ఎటువంటి స్పందనా కనబరచలేదు. ఇప్పటికి కూడా ఇసుకలారీల రవాణా సృష్టిస్తున్న విధ్వం సాన్ని ప్రశ్నించ కుండా ఓ ఘటనను మాత్రమే వేధికమీదికి తీసుకువస్తూ అసలు సమస్యను పక్కనవేస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. అధికార పక్షంలోని వ్యక్తులే ఇసుకదందా నిర్వహిస్తున్నారన్నది అక్షరసత్యం. అధికారం చేతిలో ఉందికదా అని గ్రామాల్లో అరాచకం చేస్తూ లారీల వేగాన్ని నియంత్రిం చమని, ఇతర వాహనాల రాకపోకలకు అడ్డుతగలవద్దని గ్రామస్తులు విజ్ఞప్తిచేసిన ప్రతిసారి ఇంతకంటే భయంకరంగానే దాడులు చేసేందుకు తెగబడ్డ ఇసుక కాంట్రాక్టర్ల ఆగడాలు అనేక అనర్థాలకు దారితీసిన సందర్భాలు లేకపోలేదు. లారీలకు ఇన్సూరెన్సులు ఉన్నాయి.. డ్రైవర్లకు లైసెన్సులు ఉన్నాయి.. ఒకరో, ఇద్దరో వేగానికి బలికాక తప్పదు కేసులు పెట్టుకోండి ఇన్సూరెన్సులు క్లైంచేసుకోండంటూ కాంట్రాక్టర్లు నేరుగా కమలాపురం, కట్టుమల్లారం గ్రామాల్లో గ్రామస్తులను బెదిరించన ఘటనలకు రోజుల తరబడి గ్రామస్తులంతా లారీలను నిలిపివేసినప్పటికీ శాశ్వత పరిష్కారం చేపించకుండా ఇష్టారీతిన గ్రామాలకు దారులు లేకుండా రోజూవారీగా వందలకొద్దీ లారీల ద్వారా ఇసుక రవాణా చేస్తున్న సందర్భంలో ఆయా గ్రామాల ప్రజలు పడ్డ ఇబ్బందులపై ఏ ఒక్కరూ మాట్లాడకపోవడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ గ్రామానికి చెందిన వ్యక్తిని ఇసుక కాంట్రాక్టర్ దాడిచేసిన గాయపరిచిన ఘటనపై స్పందించిన రీతిలోనే తమ సమస్య పరిష్కారంపై కూడా గట్టి దృష్టిపెట్టి శాశ్వత పరిష్కారం కోసం కృషిచేయాలని రాజకీయ పక్షాలను ఇసుక రీచ్‌ల బాదిత గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.



## బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తున్న మంత్రి శ్రీధర్ బాబు

### మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మేరు సంఘం నాయకులు

మంథని ప్రభాతవార్త :

బడుగు బలహీన వర్గాలకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేయూత నందిస్తున్నారని అందులో భాగంగా మేర కులస్తులను గుర్తించి మంథనిలో మేర సంఘ భవనానికి రూ.20 లక్షల ను కేటాయించడం శుభ పరిణామమని మంథని మేరు సంఘం నాయకులు అన్నారు.మంథని పట్టణంలో మేర కుల సంఘ భవనం నిర్మాణానికి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు 20 లక్షల రూపాయలను మంజూరు చేశారు. మంత్రి శ్రీధర్ బాబుకు మేర కులస్తులు కృతజ్ఞతలు తెలుపుతూ శనివారం మంథని పట్టణంలోని బతుకమ్మ చౌక్ వద్ద నుండి అంబేద్కర్ చౌక్ వరకు మహిళలు, పిల్లలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌక్ వద్ద మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి మేర కుల మహిళలు, పురుషులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మేరు సంఘం నాయకులు మంతెన సాయిచరణ్ (టింకు), మాడిశెట్టి రాజేశ్వర్, మాడిశెట్టి ప్రతాప్, గూడూరి సులోచన లు మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో మేము కుల సంఘ భవనాన్ని నిర్మించుకుంటామని అన్నారు. కుట్టు మిషన్లతో బట్టలు కుట్టుకుని జీవించే మేము గ్లోబలైజేషన్ లో భాగంగా రెడీమేడ్ దుస్తుల వ్యాపారాల వల్ల ఉపాధి కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్నామని, మాకు అత్యాధునిక కుట్టు మిషన్ లను, ప్రభుత్వం నుండి రుణాలను అందించి ఆదుకోవాలని మంత్రి శ్రీధర్ బాబు ద్వారా ప్రభుత్వాన్ని వేడుకుంటున్నామన్నారు ఈ కార్యక్రమంలో మంథని మేర సంఘం నాయకులు పెండ్యాల తిరుమలయ్య, గూడూరి రాజేందర్, రాపర్తి సంతోష్, మాడిశెట్టి రాజేందర్, మంతెన శంకరయ్య, మాడిశెట్టి శ్రీనివాస్, సుదర్శన్, సురేందర్, గూడూరి ధనుంజయ, గట్ల శ్రీకాంత్, మాడిశెట్టి లక్ష్మీ మ్మనారాయణ, రాయి ప్రకాష్, విష్ణువర్ధన్, మంతెన రాజు, సదానందం, పెండ్యాల రామ్ కుమార్, రాయి వేణుగోపాల్, పెండ్యాల శ్రీధర్, చంద్రశేఖర్, మాడిశెట్టి సంతోష్, నాగార్జున, సాయికిరణ్, పెండ్యాల లిఖిత్ లతో పాటు మేరు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కళాకారుల ఎంపిక పోటీలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆర్జీ 1 ఆధ్వర్యంలో సిఇఆర్ క్లబ్‌లో ఆర్జీ 1, 2 ఏరియాలకు సంబంధించి కళాకారులకు ఎంపిక పోటీలను శనివారం నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా ఆర్జీ 1 సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ పోటీల్లో సింగరేణి స్థాయి కల్చరల్ పోటీలకు ఆర్జీ 2 కళాకారులు ఎంపికయ్యారు. ఎంపికైన వారిలో కర్ణాటక సంగీతంలో వంశీ నాయక్, గజల్ విభాగంలో బంభక్ రాకేష్, జానపద గీతంలో కనకం రమణయ్య, గిటార్ విభాగంలో దుర్గా కోటి, మోత్ ఆర్గాన్లో అదిల్ మొహమ్మద్, హాస్యవల్లరిలో నీలం మదన్మోహన్, ఫ్లూటు విభాగంలో గీస రామారావు, జానపద బృంద నృత్యంలో కనకం రమణయ్య బృందం ఎంపికయ్యింది. పోటీలకు న్యాయ నిర్ణేతలుగా సింగరేణి విశ్రాంత కళాకారులు, ప్రజానాట్యమండలి సీనియర్ కళాకారులు కవంపల్లి స్వామి, కాశిపాక రాజమోళి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 1 అండ్ 2 స్పోర్ట్స్ సూపర్ వైజర్లు రమేష్ కుమార్, నరేందర్ రెడ్డితోపాటు కో ఆర్డినేటర్లు సత్యనారాయణ, కిషోర్ పాల్గొన్నారు.

# రూ.1.11కోట్ల విలువ చేసే 222 కిలోల గంజాయి పట్టివేత

### మీడియాకు వివరాలు తెలిపిన సిఐ నాగరాజు

### సరఫరా చేస్తున్న ఇద్దరు నిందితుల అరెస్ట్

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 11 ప్రభాతవార్త:



అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నిషేదిత గంజాయిని అక్రమంగా తరలిస్తున్న ముఠాను అశ్వారావుపేట పోలీస్‌లు అరెస్టు చేశారు. మొత్తం 222 కిలోల గంజాయి పట్టుకోగా పట్టుబడిన గంజాయి విలువ రూ.1.11కోట్లు ఉంటుందని తెలిపారు. ఈ మేరకు శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో మీడియా సమావేశం నిర్వహించి వివరాలు తెలిపారు. అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని జంగారెడ్డి గూడెం రోడ్‌లో అశ్వారావుపేట పోలీసులు వాహన తనిఖీలు చేపట్టగా, అనుమానాస్పదంగా జంగారెడ్డిగూడెం నుండి అశ్వారావుపేట వైపు నకు పారిపోతున్న స్విఫ్ట్ కారును వెంబడిరచి కొద్ది దూరంలో పట్టుకున్నారు. అనంతరం విచారించగా హైదరాబాద్ కు చెందిన ఊంగరాల సరిన్ కుమార్, బెల్లంపల్లికి చెందిన బాబర్ ఖాన్‌లను అదుపులోకి తీసుకొని వాహనంలో ఉన్న 222 కిలోల బరువు గల 111 ప్యాక్కెట్ల నిషేదిత గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వీరు విశాఖపట్నంకు చెందిన పంగి శ్రీను వద్ద రూ.4 లక్షలకు కొనుగోలు చేసి మహారాష్ట్రలోని నాగపూర్‌కు చెందిన ఇంతియాజ్‌కు ఎక్కువ మొత్తానికి అమ్మడానికి వెళ్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపద్యంలో వాహనాల తనిఖీలు ఎక్కువగా ఉన్నాయని భావించి సరిన్ కుమార్ స్నేహిత్కులైన హైదరాబాద్‌కు చెందిన ఫీరోజ్, సంతోష్‌లను ఇట్టి గంజాయి వాహనానికి ఇన్నోవా కార్‌ను పైలట్ వాహనంగా కూడా పెట్టుకున్నారు. గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వాహనాన్ని చాకచక్యంగా పట్టుకున్న అశ్వారావుపేట పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు. సిఐ నాగరాజు రెడ్డి కేసు నమోదు చేసి ఇద్దరు నిందితులను అరెస్టు చేయగా, గంజాయిని తరలించడానికి ఉపయోగించిన వాహనంను,




నిందితులు ఉపయోగించిన సెల్‌ఫోన్‌లు, రూ.4వేల నగదును కూడా స్వాదీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. వాహన తనిఖీలలో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమాకాంత్, ఎస్సైలు ప్రవీణ్, రామారావు, అశ్వారావుపేట ఎస్సై రామ్మూర్తి సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పదవికి పగడాల లచ్చిరెడ్డి దరఖాస్తు

*తల్లాడ, అక్టోబర్ 11, ప్రభాతవార్త*



ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష (డీసీసీ) బాధ్యతలను తనకు అప్పగించాలని ఖమ్మం జిల్లా తల్లాడ మండలంలోని రంగం బంజర గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పగడాల లచ్చిరెడ్డి దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు శనివారం ఖమ్మంకు వచ్చిన అఖిలభారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసిసి) పరిశీలకులు మహేంద్ర న్ కు ఆయన దరఖాస్తు పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 25ఏళ్లకు పైగా కాంగ్రెస్ పార్టీకి జిల్లాలో సేవలందించానని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల మాజీ అధ్యక్షులుగా పనిచేయడంతో పాటు వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా విధులు నిర్వహించినట్లు వెల్లడించారు. అనేకమంది ముఖ్య నాయకులతో అనుచరుడుగా ఉంటూ తల్లాడ మండలంలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా విధులు నిర్వహించారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా తనకు ప్రత్యేకమైన గుర్తింపు ఉందని, జిల్లా కాంగ్రెస్ డిసిసి అధ్యక్షులుగా తనకు బాధ్యతలు ఇవ్వాలని ఈ మేరకు పరిశీలకులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని ఏఐసీసీ పెద్దల దృష్టికి తీసుకెళ్తానని పరిశీలకులు చెప్పినట్లు లచ్చిరెడ్డి తెలిపారు.

## విద్యుత్ షాక్ తో రైతు మృతి.

*తిరుమలాయపాలెం, అక్టోబర్ 11(ప్రభాత వార్త)*



తిరుమలాయపాలెం మండల పరిధిలోని పడమటి తండా గ్రామానికి చెందిన భూక్య చంద్రు (54) శనివారం మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో రోజువారీగా తన మిర్చి తోటకు నీళ్లు కట్టడానికి వెళ్లగా, ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై బావిలో పడి మృతి చెందాడని గ్రామస్థులు తెలిపారు. ఘటన స్థలానికి పోలీసు వెళ్ళి పరిశీలించి, శవాన్ని పోస్టుమార్టం, నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించామన్నారు. మృతుడి కుమారుడైన భూక్య నరేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు.

## ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి....

*.!!ప్రభాతవార్త కేతేపల్లి అక్టోబర్ 11*

కేతేపల్లి మండలంలోని ఇనుపాముల గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య.ధాన్యం కొనుగోళ్లపై ప్రభుత్వం అవలంబిస్తున్న అలసత్వపు చర్యలపై, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయన రైతులతో మాట్లాడారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ మూర్ఖపు చర్యలతో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వానా కాలంలో పండిన పంటను కొనుగోలు చేసే చర్యలు ప్రభుత్వం ఇప్పటివరకు తీసుకోలేదు.మంత్రులకు, ఎమ్మెల్యేలకు అధికారుల మధ్య సఖ్యత లేదు.సీఎం రేవంత్ రెడ్డి రైతులను, వారి అవసరాలను గాలికి వదిలేశారు.సీఎం ఇప్పటి వరకు పండించిన పంటకు మద్దతు ధర ఇస్తామని, కొనుగోలు వేగంగా జరపాలని, కొనుగోలు చేయడానికి కావలసిన సదుపాయాలు ఏర్పాటు చేయాలని రివ్యూలు చేసిన దాఖలాలు లేవు.కేసీఆర్ హయాంలో పంట చేతికి రాగానే అధికారులు, మిల్లర్లు కలిసి రివ్యూ మీటింగులు నిర్వహించి, సమన్వయంతో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసేవాళ్లం.రైతు పంట కాపాడేందుకు అప్పుడు ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకునేది కానీ ఇప్పుడు ఆ సమన్వయం, ఆ శ్రద్ధ కనిపించడం లేదు.అలాగే కేసీఆర్ పాలనలో రైతుబంధు, రైతు బీమా, ఉచిత 24 గంటల విద్యుత్ వంటి పథకాల ద్వారా తెలంగాణ రైతుకు గౌరవం దక్కింది.బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు ఆనందంగా ఉండేవాళ్లు కానీ ఇప్పుడు ప్రభుత్వ నిరక్ష్యంతో రైతు ఆందోళనలో ఉన్నాడు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అవలంభిస్తున్న చర్యలతో రాష్ట్ర అభివృద్ధి 30 ఏండ్లు వెనక్కి వెళ్లింది.కేసీఆర్ హయంలో దేశానికి అన్నం పెట్టిన ఘనత తెలంగాణ రైతన్నలది.నేడు రైతుల శ్రమను కాంగ్రెస్ నాయకులు దోచుకుతింటున్నారు.కేసీఆర్ చేసిన దానికంటే గొప్పగా చేస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ నాయకులు నేడు రైతులను నట్టేటా ముంచారు.బిసిలకు 42!! రిజర్వేషన్లు అనేది కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుతున్న నాటకం అనేది తేట తెల్లమయిపోయింది.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి చేసింది ఏమిలేక ఎన్నికలు పెట్టే పరిస్థితిలో కూడా లేదు.22 నెలలు గడుస్తున్నా గ్రామాలకు సర్పంచ్లు లేక గ్రామాల అభివృద్ధి కుంటు నపడింది.కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు అధికారదాహంతో పాలనను గాలికి వదిలేశారు.

## సినీ తరహాలో గోవుల అక్రమ రవాణా అడ్డుకట్ట వేసిన పోలీసులు రెండు కేసుల్లో 34 గోవులు స్వాధీనం



*భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :*

ఇటీవల స్మగ్లింగ్ కు చెందిన పుష్ప సినిమా వంటివి చూసి ప్రేరేపితమవుతున్న కొందరు అక్రమార్కులు గంజాయి రవాణాలో ఉపయోగించేవారు... అదేవిధంగా గోవులను సైతం అక్రమంగా తరలించే అక్రమార్కులు మేము ఏమన్నా తక్కువ అన్న చందంగా రెచ్చిపోతున్నారు. కానీ గంజాయి రవాణా లోనే డేగ కన్ను వేసి వ్యూహాలను విఫలం చేసిన పోలీసులు... గోవులను ఎలా వదులుతారని తమకు ఎందుకు అంత చిక్కలేదో... చివరికి కాఖీల వలలో చిక్కారు. వివరాలలోకి వెళితే భద్రాచలం పట్టణంలోని అంతర్రాష్ట్ర వద్ద పోలీసులు 24 గంటల గస్తీ కాస్తుండగా... శుక్రవారం అర్ధరాత్రి చింతూరు నుంచి హైదరాబాద్కు అశోక్ లైలాండ్ లారీలు ఐదు గోవులను అక్రమంగా తరలిస్తుండగా పోలీసులు తనిఖీ చేసి పట్టుకున్నారు. అదేవిధంగా శనివారం ఉదయం సినీ పక్కిలో ఒక డీసీఎం లారీ కు బయట వైపున టమాటాల ట్రేలతో అమర్చి టమాటాలు తరలిస్తున్నట్లు రూపొందించి ఏకంగా భారీగానే గోవులను తరలించేందుకు పూనుకున్నారు. కానీ వీరు వ్యూహాన్ని పోలీసులు విఫలం చేసి డీసీఎం లో తరలిస్తున్న 30 గోవులను గుర్తించారు. వెంటనే డీసీఎంను పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించి గోవులను కిందికి దించగా అందులో అప్పటికే ఒక ఆవు ఊపిరాడక మరణించింది. ఈ అక్రమ రవాణాకు పాల్పడిన ఏలూరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని భద్రాచలం పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. స్వాధీన పరుచుకున్న గోవులను పాల్వంచలోని అన్నపూర్ణ గోశాలకు తరలించారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లు పట్టివేత





*మణుగూరు,*

*ప్రభాతవార్త, అక్టోబర్11 :*

మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో ఎలంటి అనుమతులు లేకుండా గోదావరి నుంచి ఇసుక తరలిస్తున్న 6ట్రాక్టర్లను శనివారం మణుగూరు తహశీల్దార్ అద్దంకి నరేష్ పట్టుకున్నట్లు తెలిపారు. అనంతారం గ్రామం వద్ద గోదావరి నుంచి ఇసుకను అక్రమంగా 6 ట్రాక్టర్లతో తరలిస్తుండడంతో వాటిని పట్టుకొని స్థానిక తహశీల్దార్ కార్యాలయానికి తరలించినట్లు ట్రాక్టర్ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటీ రామారావు, ఆర్ఐ గోపి పాల్గొన్నారు.

## సాగర్ కాలువలో పడి వ్యక్తి మృతి

*కల్లూరు అక్టోబర్ 11, ప్రభాతవా*



కల్లూరు మండల పరిధిలోని ఎర్ర బంజర గ్రామానికి చెందిన గుగులోతు సైదులు (70) అతను ఎర్ర బంజర గ్రామం నుంచి కొత్త బోడిమెల్ల బంధువులు ఇంటిదగ్గర కు సైకిల్ పై వెళ్లి వస్తుండగా ప్రమాదవశాత్తు లక్ష్మీ మ్మపురం వద్ద వంతెన వద్ద కాలువలో పడిపోవడంతో బంధువులు గృహస్తులు వెతికిలాడిన దొరకకపోవడంతో సాయంత్రం వేళ మృతదేహం బయటకు వచ్చింది. కుటుంబీకులు ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై హరిత తెలిపారు. భౌతిక దేహమును పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.






## వ్యక్తి వద్ద బంగారం తస్కర నిందితులని కోర్టులో హాజరుపరిచిన పోలీసులు

*..కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ ప్రభాతవార్త:*

మద్యం మత్తులో ఉన్న ఓ వ్యక్తిని అద్దె ఆటోలో తీసుకెళ్లి మార్గమధ్యంలో అతని వద్ద ఉన్న బంగారపు ఉంగరాలను తస్కరించిన వ్యక్తులను ఈ రోజు కొత్తగూడెం వన్ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడంతోపాటు వారి వద్ద నుంచి బంగారం రికవరీ చేసి నిందితులను కోర్టులో హాజరు పరిచారు. ప్రాథమిక వివరాలు ఇలా ఉన్నాయి.. ఈ నెల 3వ తేదీన మద్యం మత్తులో పోస్ట్ ఆఫీస్ సెంటర్లో ఉన్న నర్సయ్య అనే వ్యక్తిని సబ్బరపు ప్రవీణ్ మరియు సబ్బరపు వరుణ్ అనే ఇద్దరు వ్యక్తులు ఒక కిరాయి ఆటోని ఆపి ఇంటి వద్ద దింపాలని ఆటోలో ఎక్కించుకొని బయలుదేరారు. మార్గమధ్యంలో రామవరం బ్రిడ్జి వద్ద అతన్ని ఆటోలో నుంచి దించి ఆటో వెళ్ళిపోయాక నరసయ్య వేలుకి ఉన్న రెండు బంగారు ఉంగరాలు తస్కరించి పారిపోయారు.వారిపై కేసు నమోదు కాగానే ఈరోజు వారిని పట్టుకుని వారి వద్ద నుండి దొంగిలించిన రెండు బంగారు ఉంగరాలని స్వాధీన పరచుకుని నిందితులని అరెస్ట్ చేసి కోర్ట్ ముందు హాజరు పరచనైనదని వన్ టౌన్ సీఐ కరుణాకర్ వివరాలను వెల్లడించారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పదివేలు ఆర్థిక సహాయం



*కారేపల్లి అక్టోబర్ 11 ప్రభాతవార్త*

సింగరేణి మండలం తులిస్యతండా గ్రామానికి చెందిన లకావత్ ఆకాష్ రెండు రోజుల క్రితం ఆదం రోడ్డు ప్రమాదం జరిగి ఖమ్మం ప్రవేట్ హాస్పిటల్ నందు వైద్య చికిత్స పొందుతున్నాడు. సమాచారం తెలుసుకున్న వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ పదివేల రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేశారు. హాస్పిటల్ యాజమాన్యంతో మాట్లాడి మెరుగైన వైద్యం చేయాలనీ హాస్పిటల్ సూచించారుఆర్థిక సహాయం చేసినా ఎమ్మెల్యేకు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## బాధిత స్నేహితుని కుటుంబానికి తోటి స్నేహితుల చేయూ

*కారేపల్లి అక్టోబర్ 11 ప్రభాతవార్త:*

కారేపల్లి మండలం పేరుపల్లి కి చెందిన యువకుడు సిరికొండ కృష్ణారావు కొద్ది రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుడి పదవ తరగతి (20002001)స్నేహితుల బృందం 13 వేల రూపాయలను వాట్సాప్ ద్వారా స్నేహితులు తలా కొంత వేసుకొని సేకరించిన నగదును శనివారం ఆ గ్రామ పెద్ద మనుషుల సమక్షంలో బాధితుడి కుటుంబానికి అందించారు. స్నేహితుల బృందాన్ని గ్రామస్తులు కొనియాడారు.

## వివాహిత అదృశ్యంపై కేసు నమోదు

*ములకలపల్లి అక్టోబర్ 11 ప్రభాతవార్త :*



మండలంలోని ముత్యాలంపాడు గ్రామానికి చెందిన ఓ వివాహిత అదృశ్యమైన ఘటనపై ఆమె భర్త ఫిర్యాదు మేరకు శనివారం ములకలపల్లి పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదైంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ముత్యాలంపాడు గ్రామానికి చెందిన పోడియం కాంచన (35), భర్త ప్రసాద్తో కలిసి నివాసం ఉంటోంది. కాంచన గత నెల 16వ తేదీ ఉదయం 9 గంటల సమయంలో హాస్పిటల్కు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి బయటకు వెళ్లారు.అయితే, ఆమె తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు, బంధువులు చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలించారు. ఎంత వెతికినా కాంచన ఆచూకీ లభించకపోవడంతో, ఆమె భర్త పోడియం ప్రసాద్ ఫిర్యాదు మేరకు ఎస్సై మధుప్రసాద్ మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందింవ్వాలి

**- ఇంచార్జ్ డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్**



దుమ్ముగూడెం ప్రభాతవార్త :

విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించాలిగిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు వారి ఆరోగ్య పరిరక్షణతో పాటు మెనూ ప్రకారం సమయానుకూలంగా భోజనం అందించి ఇప్పటి నుండే పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధం అయ్యేలా సంబంధిత హెచ్ఎం, వార్డెన్, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఇంచార్జ్ డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్ అన్నారు. శనివారం దుమ్ముగూడెం మండలం కొత్తపల్లి గ్రామంలో ఉన్న గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాలలోని పరిసరాలు మరియు వంటగది, సామాన్లు నిలువ చేసే స్టోర్ రూమ్, డార్మెటరీ, డైనింగ్ హాల్ పరిశీలించి నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ ప్రకారము సమయానుకూలంగా ఆహార పదార్థాలు అందిస్తున్నది లేనిది విద్యార్థులను అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు మంచి పౌష్టికరమైన ఆహారం అందించాలని, వర్షాకాలం నడుస్తున్నందున పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని రాత్రిపూట విద్యార్థులు ఎవరు బయటకు రాకూడదని, విషపూరితమైన క్రిమి కీటకాలు సంచరించవచ్చని అందుకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్ఎంకు ఆదేశించారు. ఆశ్రమ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఆరోగ్యరీత్యా ప్రత్యేక వైద్య పరీక్షలు చేయడానికి ఆశ్రమ పాఠశాలలో పనిచేసే ఏఎన్ఎం లకు సరఫరా చేసిన మెడికల్ కిట్లను పరిశీలించి విద్యార్థులు ఎవరైనా అస్వస్థతకు గురి అయితే వెంటనే వైద్య చికిత్సలు అందించాలని అన్నారు. డైలీ వేజ్ వర్కర్లు సమ్మెలో చేస్తున్నందున పాఠశాల పరిసరాలు మరియు తరగతి గదులు శుభ్రంగా ఉండేలా చూసి విద్యార్థులకు ఉన్న సిబ్బంది తోటే సమయానుకూలంగా వంట చేయించి పెట్టాలని, విద్యార్థుల చదువుకు మాత్రం భంగం కలగకుండా చూడాలని, వంట చేసే సిబ్బంది పరిశుభ్రతను పాటించాలని, వంట చేసిన తర్వాత విద్యార్థులకు సరఫరా చేసేముందు హెచ్ఎం మరియు ఉపాధ్యాయులు తిన్న తర్వాతనే వారికి వడ్డించాలని అన్నారు. అనంతరం డివిజన్ స్థాయి క్రీడలలో పాల్గొని ఈనెల 16, 17 తేదీలలో జరుగు రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన నాగేంద్రబాబు వాలీబాల్, కోర్సా సాయిరాం కోకో క్రీడలలో పాఠశాల నుంచి ఆడటానికి వెళ్తున్నందున వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల హెచ్ఎం నరసింహారావు, పిడి బట్ట హరికృష్ణ, పీఈటి గంగారాం, సిఆర్టి సునీత, కంప్యూటర్ ఆపరేటర్ కోటేశ్వరరావు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జివో నెం.64ను రద్దు చేయాలి

**- 31వ రోజుకు చేరిన డైలీ వేస్ వర్కర్ల రాష్ట్రవ్యాప్త సమ్మె**

దుమ్ముగూడెం ప్రభాతవార్త :





దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం ఆశ్రమ పాఠశాల ఎదుట డైలీ వేస్ వర్కర్ ల రాష్ట్రవ్యాప్త సమ్మె 31 వ రోజు సందర్భంగా శనివారం తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు యలమంచి వంశీ క్రిష్ణ సమ్మె శిబిరాన్ని సందర్శించి సమ్మెకు మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 31 రోజులుగా సమ్మె చేస్తున్న వారిని ప్రభుత్వం పట్టించుకోకపోవడం దురదృష్టకరమైన అన్నారు. జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం 26,800 జీతం ఇవ్వాలని, వీరికి వ్యతిరేకంగా ఉన్న జీవో నెంబర్ 64 ని తక్షణం రద్దు చేయాలని, వీరికి ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఐటిడిఏ ఆధ్వర్యంలో నడుస్తున్న పోస్ట్ మెట్రిక్ హాస్టల్లలో దాదాపు 618 మంది, ఆశ్రమ పాఠశాలలో 3070మంది, హాస్టళ్లల్లో దాదాపు 400 మంది వర్కర్లు పనిచేస్తున్నారని, భద్రాచలం ఐటిడిఏ పరిధిలోని 30 పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లల్లో దాదాపు 100 మంది, దాదాపు 70 ఆశ్రమ స్కూళ్లల్లో 400 మంది పనిచేస్తున్నారని, వీరందరికీ న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల కార్యదర్శి సరియం కోటేశ్వరావు, రైతు సంఘం మండల కమిటీ సభ్యులు కాక కృష్ణ, డైలీ వేజ్ వర్కర్స్ జిల్లా కార్యదర్శి హీరా లాల్, సమ్మక్క, బాపనమ్మ, సత్యనారాయణ, లక్ష్మీ, భద్రమ్మ, తాటి పాపారావు, లక్సయ్య, రాజు, రామక్కతదితరులు పాల్గొన్నారు.

# యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్కు ఎంపికైన బొమ్మరిల్లు

**- సారపాక వాసి ఎస్ఎస్ వంశీ షార్ట్ ఫిలింకు దర్శక నిర్మాత**






సారపాక, ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్ కార్యక్రమంలో మూడు నిమిషాల నిడివిలో తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలు, ప్రభుత్వ పథకాలను ప్రతిబింబించేలా రూపొందించిన బొమ్మ రిల్లు అనే షార్ట్ ఫిలిం ఎంపికైంది. ఈ షార్ట్ ఫిలింకు దర్శకుడు, నిర్మాతగా సారపాకకు చెందిన ఎస్ఎస్ వంశీ వ్యవహరించారు. తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన వివరాల్లో ఎంపి కైన చిత్రాలకు తగిన పారితోషికాలు, గుర్తింపులు ఇవ్వబడతాయని పేర్కొంది. మొదటగా ఈనెల 9న జరగవలసిన కార్యక్రమం, ఎన్నికల కారణంగా వాయిదా పడగా, కొత్త తేదీ ఇంకా ప్రకటించలేదు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు దేశం అంతట పరిచయం చేసే ఉద్దేశంతో ఈ సినిమా రూపొందించామని తెలిపారు. ప్రభుత్వం ఇలాంటి ప్రతిభావం తుల్ని ప్రోత్సహించడం సంతోషకరమని అన్నారు. కాగా ఆయన ఇప్పటికే ఎన్నో షార్ట్ ఫిలిమ్స్, కవర్ సాంగ్స్ చేసి, తన ప్రత్యేకతను చూపించారు. ఆయన ప్రతిభను గుర్తించి తన షార్ట్ ఫిలింను ఎంపిక చేసిన తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# సాగర్‌ను పరామర్శించిన బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపి రెడ్డి



**సారపాక, ప్రభాతవార్త:** తాళ్ల గోమ్మూరు పంచాయతీ బిఆర్ ఎస్ పార్టీ నాయకులు ముత్యాలా సాగర్ ఇటీవల రోడ్డు ప్రమాదం లో గాయపడిన విషయం తెలుసుకొని శనివారం ఇంటికి వెళ్లి ఆ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు గోపి రెడ్డి రమణ రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బానోత్ శ్రీను (ఎర్ర శ్రీను), మాజీ సర్పంచ్ పుల్లారావు, దాసరి సాయి, రంజిత్ ఉన్నారు.




# కన్నులపండువగా రామయ్య కళ్యాణం



భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వ్చ ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగల్యపూజ, మాంగల్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరింపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



# నేడు సారపాకలో బిసి ఐక్యవేదిక సమావేశం

**- బీసీ లందరూ సకాలంలో హాజరు కావాలి**

**- బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు మహంకాళి రామారావు**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండలంలోని బిసి లందరూ నేడు సారపాకలో నిర్వహించనున్న బీసీ సంఘం ఐక్య వేదిక సమావేశానికి హాజరుకావాలని బిసి సంఘం జిల్లా అధ్యక్షులు మహంకాళి రామారావు శనివారం ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో ఎన్నికల నిర్వహణపై జీవో నెంబర్ 9 పై స్టే విధించడంతో ఎన్నికల నిర్వహణ ఆగిపోయింది. బీసీలకు అన్యాయం జరిగింది. దీనిపై మండల వ్యాప్తంగా ఉన్న బీసీ సంఘాల నాయకులు కార్యకర్తలు అందరమూ సమావేశమై భవిష్యత్ కార్యాచరణ చర్చించాలని నిర్ణయించారని పార్టీలకతీతంగా అన్ని కుల సంఘాల నాయకులు కార్యకర్తలు హాజరవ్వాలని పిలుపునిచ్చారు.

# అమ్మ వారి దయ సింగరేణి కార్మికులకు శ్రీ రామ రక్షా పాల్గొన్న సింగరేణి డైరెక్టర్స్

**రుద్రంపూర్, అక్టోబర్ 11 ప్రభాతవార్త:**

కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయములోని మహా అన్నదానం కార్యక్రమమును కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సింగరేణి సంస్థ డైరక్టర్(ఆపరేషన్స్)ఎల్.వి. సూర్యనారాయణ, డైరక్టర్ (ప్లానింగ్ ప్రాజెక్ట్స్) కే. వెంకటేశ్వర్లు పాల్గొని జనరల్ మేనేజర్ కార్యాలయములోని అమ్మవారిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలను ఆచరించి అనంతరము వారు మహా అన్నదానం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొత్తగూడెం ఏరియా సింగరేణి ప్రాంతాలన్నిటిలోకి మత సామరస్యానికి ప్రతీక అని, ఒకరిని ఒకరు గౌరవిస్తూ అన్నీ మతాల వారు అన్ని పండుగలను కలిసి జరుపుకునే సంప్రదాయం చాలా గొప్పదని అన్నారు. దసరా సందర్భంగా దేవీ నవరాత్రులను ముగించుకొని కొత్తగూడెం ఏరియాలోని ప్రతీ గని / డిపార్ట్మెంట్ లలో సహపంక్తి భోజనాలను ఏర్పాటు చేసుకొని అందరినీ ఆహ్వానించి మనమంతా ఒక్కటే అని ఐక్యత ను చాటడమే ఈ మహా అన్నదానం భోజనాల ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిఎంతో పాటు కొత్తగూడెం ఏరియా గుర్తింపు సంఘం ఏఐటియూసి వైస్



ప్రెసిడెంట్ కే. రాములు, ప్రతినిధ్య సంఘం ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.రజాక్, అధికారుల సంఘం (సిఎంఓఏఐ) జనరల్ సెక్రెటరీ ఏ.ఉపేందర్ బాబు, కార్పొరేట్ నుండి డైరెక్టర్స్ తో పాటు వివిద విభాగల అధిపతులు, జిఎం (సిపిపి) ఏ.మనోహర్, జిఎం (ఈ ఎం) ఎన్. దామోధర రావు, జిఎం (ఈ ఎం) అండర్ గ్రౌండ్ మైన్స్ వై. రఘురామి రెడ్డి, జిఎం (క్వాలిటి) కొత్తగూడెం రీజియన్ జే.వి.రమణ, జిఎం (సేఫ్టీ) కొత్తగూడెం రీజియన్ కే.జి. తివారీ, జిఎం (పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ జి.వి. కిరణ్ కుమార్, హెచ్ఓడి (పర్సనల్) ఈఈ ఏ.జే.ఎం. మురళీధర్ రావు, ఎస్ఓటు డైరెక్టర్ (ఆపరేషన్స్) బి. రవీందర్, ఎస్ఓటు డైరెక్టర్ (ప్లానింగ్ ప్రాజెక్ట్స్) సబ్బాని లక్ష్మణ్, కొత్తగూడెం ఏరియా ఎస్ఓ టు జిఎం జి.వి. కోటి రెడ్డి, ఏరియా ఇంజనేర్ కే.సూర్యనారాయణరాజు, ఏజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# యోగా విధ్యార్ధులను అభినంధించిన జిఎం

**కొత్తగూడెం, అక్టోబర్ 11 ప్రభాతవార్త:**

అదియోగి పరమేశ్వరి ఫౌండేషన్" వారి 4వ రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఎంపిక అయిన విద్యార్ధినీ, విధ్యార్ధులను జిఎం(పర్సనల్) వెల్ఫేర్స్, ఎస్ఆర్ జి.కే.కిరణ్ కుమార్ అభినంధించారు. హైదరబాద్ మణికొండలోని భాష్యం బ్లూమ్ స్కూల్ లో ఆదివారం నిర్వహించబోయే 4వ రాష్ట్ర స్థాయి యోగా ఛాంపియన్ షిప్ కు సింగరేణి సేవా సమితి ద్వారా శిక్షణ పొంది, ఎంపికైన విద్యార్ధినీ, విధ్యార్ధులను సింగరేణి కొత్తగూడెం ప్రధాన కార్యాలయంలోని జిఎం(పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ ఛాంబర్ ప్రత్యేకంగా అభినంధించారు. ఈ కార్యక్రమంలో



డిజిఎం(పర్సనల్) కేసా నారాయణ రావు, యోగా గురువు గుమలాపురం సత్యనారాయణ, విద్యార్ధినీ, విధ్యార్ధులు పాల్గొన్నారు.

# సర్పాలు మనుషులకు ప్రకృతికి ఉపయోగకర జీవాలు

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 11 ప్రభాతవార్త:**

సర్పాలు మనుషులకు ప్రకృతికి ఉపయోగకర జీవాలని ప్రాణధార ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు, స్నేక్ రెస్క్యూ స్పెషలిస్ట్ జిమ్ సంతోష్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని రామవరం, రామాటకీస్ ఏరియా, పాత కొత్తగూడెం, బాబు క్యాంప్, సెంట్రల్ పార్క్ ప్రాంతాల్లో ఇటీవల ఇళ్లల్లోకి చేరి సురక్షి తంగా బంధించబడిన నాలుగు నాగు పాములు(నాజా నాజా), నూనె కట్లపాము (వోల్ఫ్ స్నేక్),జెర్రి పోతు (రాట్ స్నేక్) జాతులకు చెందిన ఆరు పాములను ప్రాణధార ట్రస్ట్



వ్యవస్థాపక అధ్యక్షుడు, స్నేక్ రెస్క్యూ స్పెషలిస్ట్ జిమ్ సంతోష్, సభ్యుడు నారదాసు శ్రీకాంత్ (చోటు) శనివారం అడవిలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రకృతి జీవరాసులైన సర్పాలతో క్రిమి కీటకాల పంట వినాశకాల నియంత్రణ, జీవవైవిద్యం, ఔషధాల ఉత్పత్తి కోసం సర్పాల అవసరం ఉన్నదని అన్నారు.

# డిఎవి స్టేట్ గేమ్స్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన విద్యార్థులు..

**- జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైన సాయిస్ఫూర్తి డి.ఎ.వి స్కూల్ విద్యార్థులు**

**సత్తుపల్లి అక్టోబర్ 11 ప్రభాతవార్త:**

హైదరాబాద్ సఫిల్ గూడా డి.ఎ.వి స్కూల్ నందు ఈనెల 10,11 వ తేదీలలోనిర్వహించిన డి.ఎ.వి స్టేట్లేవేల్స్పోర్ట్స్ అండ్ గేమ్స్పోటీలలోతమిళనాడు,ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాలకుచెందిన 20 పాఠశాల నుండి 600 మంది విద్యార్థులుక్రీడల్లోపాల్గొన్నారు. ఈ పోటీలలో ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం బి.గంగారం సాయి స్ఫూర్తి డి.ఎ.వి స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబర్తి జాతీయ స్థాయిలో జరిగే ఆటల పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తణుకు శేష సాయి శ్రీ విద్యార్థులను అభినందిస్తూ, ఈ సంవత్సరం స్టేట్ లెవెల్ గేమ్స్ లో మా స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారని, అథ్లెటిక్స్ లో ప్రథమ, ద్వితీయ, తృతీయ పథకాలు సాధించి అగ్రగామిగానిలిచారని శనివారం పత్రికలకు తెలిపారు.14 సంవత్సరాలు విభాగంలో: చెస్ కాంపిటీషన్ లో చెస్ టీమ్ ప్రథమ స్థానాన్ని, 19 సంవత్సరాలు బాలుర విభాగంలో: వాలీబాల్ టీమ్ ప్రథమ స్థానాన్ని,19 సంవత్సరాలు బాలుర విభాగంలో డిస్కస్ త్రో జి.కె.జి గౌతమ్ ప్రథమ స్థానాన్ని, 17 సంవత్సరాల విభాగంలో: 100 మీటర్ల పరుగులో డి.సాయి విఘ్నేష్ ద్వితీయ బహుమతిని, 200 మీటర్ల పరుగులో ఎస్.లోకేష్ తృతీయ బహుమతిని,400 మీటర్ల పరుగులో ఎల్.లిఖిల్ ద్వితీయ బహుమతిని,800 మీటర్ల పరుగులో కె.ఆశ్రిత తృతీయ బహుమతిని, షార్ట్ పుట్ విభాగంలో: వై.గౌరీప్రియ ప్రథమ బహుమతిని, డిస్కస్ త్రో విభాగంలో: వై.గౌరీప్రియ ప్రథమ బహుమతిని,14 సంవత్సరాలు విభాగంలో: 100 మీటర్ల పరుగులో ఎల్.మాన్విత ప్రథమ బహుమతిని, 400 మీటర్ల పరుగులో కె. అక్షర




ద్వితీయ బహుమతిని,800 మీటర్ల పరుగులో టి.నైనిష ప్రథమ బహుమతిని, షార్ట్ పుట్ విభాగంలో: సిహెచ్. ఉపేక్ష ప్రథమ బహుమతిని సాధించారని తెలిపారు. ఈ పోటీలలో ప్రథమ,ద్వితీయ స్థానాలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు, అండర్ 19 రన్నింగ్ విభాగంలో ఎ.రోహిత, ఎన్.కృష్ణధీరజ్, ఎస్.దీక్షి త్, లాంగ్ జంప్ విభాగంలో ఎ.రోహిత, అండర్ 17 కరాటే విభాగంలో జి.కీర్తిశ్రీ, జి.శంకర్, బి.అభిరామ్, కబడ్డీ టిమ్ మరియు వాలీబాల్ టీమ్ లు నవంబర్ నెలలో ఢిల్లీ లో జరిగే డి.ఎ.వి నేషనల్ గేమ్స్ కి సెలెక్ట్ అయ్యారని తెలిపారు. ప్రతి సంవత్సరం నిర్వహించే డి.ఎ.వి స్కూల్స్ గేమ్స్ లో మా విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనపరుస్తున్నారని, చదువుతోపాటు క్రీడలకు కూడా తగు ప్రాధాన్య తీస్తున్నామని ఆమెతెలిపారు. విజేతలను, వారికి శిక్షణ ఇచ్చిన పి.డి కె.కుమారస్వామి, పి.ఇ.టి ఎమ్. రామ్ శెట్టి , పి.ఇ.టి కె. వాసుదేవరావ్ లను సాయి స్ఫూర్తిచైర్మన్ రాజ్యసభ సభ్యులు,డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి, డి.ఎ.వి తెలంగాణ జోన్ఎ రీజనల్ ఆఫీసర్ జి.ఆర్.కె. ప్రసాద్ సాయి స్ఫూర్తి కాలేజ్ చైర్మన్ దాసరి ప్రభాకర్ రెడ్డి , విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టి శ్రీమతి బండి అన్విద , సాయి స్ఫూర్తి కళాశాల ప్రిన్సిపాల్ శేష రత్న కుమారి అభినందించారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# కెవికెలో ప్రధానమంత్రి ధన్ ధన్య కృషి యోజన

**- రైతులకు అవగాహనా కల్పించిన అధికారులు**

**రుద్రంపూర్, అక్టోబర్ 11 ప్రభాతవార్త:**



కృషి విజ్ఞాన కేంద్రం లో ప్రధానమంత్రి ధన్ ధన్య కృషి యోజన అనే కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమాంలో ప్రోగ్రాము కోఆర్డినేటర్ డాక్టర్ టి. భరత్ మాట్లాడుతూ... రైతులు నాణ్యమైన విత్తనాలను సద్వినియోగం పడుచుకోవాలని ఆలాగే భూమిలో భూసారం పెంచుకోవాలని తెలపటం జరిగినది. ఈ కార్యక్రమాంలో జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు మాట్లాడుతూ... రైతులు యూరియా వాడకాన్ని తగ్గించుకోవాలని తెలపటం జరిగినది. ఈ కార్యక్రమాంలో విస్తరణ శాస్త్రవేత్త డా. ఎన్. హేమ శరత్ చంద్ర, ఉద్యాన శాస్త్రవేత్త బి. శివ, డి డి ఏ సరితా, మణుగూరు ఏ డి ఏ తాతారావు, ఎల్లందు ఏ డి ఏ లాల్ చాంద్, వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, 250 మంది రైతులు పాల్గొనడం జరిగినది.

# రెండు థర్మల్ పవర్ ప్లాంట్లకు సర్వే సిద్ధం...

**- ఎమ్మెల్యే ప్రత్యేకంగా సీఎం, డిప్యూటీ సీఎం లకు ధన్యవాదాలు**

**పాల్వంచ రూరల్, అక్టోబర్ 11 ప్రభాతవార్త:**



పాల్వంచ జెన్కో గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ... కేటీపీఎస్ లో మరో రెండు విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు ముందడుగు పడింది అన్నారు. న్యూఢిల్లీ బృందంతో సర్వే చేపట్టానన్నారని శాసనసభ సభ్యులు తెలిపారు. ప్రస్తుతం పాత ప్లాంట్ కు సంబంధించి ఏ బి సి యూనిట్లను తొలగించిన స్థలము సుమారు 420 ఎకరాలుగా అధికారులు గుర్తించారు. అల్ట్రా సూపర్ క్రిటికల్ 800 మెగావాట్ల యూనిట్కు సుమారు 230 ఎకరాల స్థలం లో నిర్మించబడిందని రానున్న మరో రెండు థర్మల్ కేంద్రాలకు 70 ఎకరాల భూమి కావాల్సి ఉంటుందని దీనిపై ప్రత్యేక సర్వే బృందం తో సర్వే చేపట్టనున్నామని తెలిపారు. కావలసిన వనరులు నీరు ,బొగ్గు,యాష్ పౌండ్స్ లకు ఉండవని , తక్కువ ఖర్చుతో అల్ట్రా సూపర్ క్రిటికల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేసుకోవచ్చని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం నికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ ప్రభాకర్ , శ్రీనివాస్ బాబు సివిల్ ఎస్ ఈ యుగోపతి, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, జమ్ముల సీతారామరెడ్డి, మరియు అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ బాలిక దినోత్సవం..

**- బాలికలు ఆత్మవిశ్వాసంతో ఎదగాలి**

**- సమస్యలను ఎదుర్కొనేందుకు అవగాహన అవసరం**

**- స్పెషల్ జ్యూడిషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు**



**పాల్వంచ టౌన్, అక్టోబర్ 11 ప్రభాతవార్త:**

ప్రపంచ బాలిక దినోత్సవం సందర్భంగా తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్ పాల్వంచలో శనివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ... బాలికల పట్ల సమాజంలో ఇంకా కొనసాగుతున్న అసమానతలు, వివక్ష, భద్రతా లోపాలు వంటి సమస్యలను ఎదుర్కొనేందుకు అవగాహన అవసరమని తెలిపారు. బాలికల విద్య, వైద్యసేవలు, పోషణ, రక్షణ వంటి హక్కులను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతీ సంవత్సరం అక్టోబర్ 11న అంతర్జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించడం వెనుక ఉద్దేశం, బాలికల హక్కుల పరిరక్షణతో పాటు సమాజంలో సమానత్వాన్ని నెలకొల్పడమే అని తెలిపారు. సమాచార హక్కు చట్టం గురించి అవగాహన కల్పించారు. బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గోపికృష్ణ మాట్లాడుతూ... ప్రతీ బాలిక తన ప్రతిభతో సమాజంలో మార్పుకు దారితీయగలదని చెప్పారు. కాలం చాలా విలువైనదని విద్యార్థినులు పట్టుదల సమయస్ఫూర్తితో ఉన్నత లక్ష్యాలతో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షి ంచారు. బాలలు లేదా బాలికలు ప్రమాదంలో ఉన్నప్పుడు వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 లేదా అత్యవసర నంబర్లు 100, 112 ద్వారా సమాచారం ఇవ్వాలని బాలికలకు కోరారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ బాలల భద్రతలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ భాగం మాధవరావు, సి డబ్ల్యూ సి మెంబర్ సాదిక్ పాషా, కళాశాల ప్రిన్సిపల్ పి.అనురాధ, వైస్ ప్రిన్సిపల్ ఆర్.సంగీత, అధ్యాపకులు పుష్ప, రమ్య,




## ప్రతి మండలంలో సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి..

**- అన్నవరపు సత్యనారాయణ డిమాండ్**

**ములకలపల్లి అక్టోబర్ 11 ప్రభాతవార్త :**



పత్తి పంట పండించే ప్రతి మండలంలోనూ రైతాంగానికి అందుబాటులో ఉండే విధంగా సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని, అలాగే సీసీఐ నిర్ణయించిన మద్దతు ధర (లీళీశి) ప్రకారం పత్తిని కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ములకలపల్లిలో తెలంగాణ రైతు సంఘం కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 202526 సంవత్సరానికి సీసీఐ క్వింటాల్‌కు ..8,110 మద్దతు ధర నిర్ణయించినప్పటికీ, నేడు పత్తి సీజన్‌లో దళారులు ..6,000 నుంచి ..7,000 మధ్యలో కొనుగోలు చేస్తూ రైతులను దగా చేస్తున్నారని మండిపడ్డారు. పత్తి పండిస్తున్న అన్ని మండలాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, లేకుంటే రవాణా భారం రైతులపై పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ములకలపల్లి నుండి సుజాతనగర్, జూలూరుపాడు వరకు రవాణా ఖర్చులు పెరిగే అవకాశం ఉన్నందున, ములకలపల్లి కేంద్రంగానే సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు క్వింటాల్‌కు ..11,500 గిట్టుబాటు ధర కల్పించాల్సి ఉండగా, కేంద్రం కేవలం ..8,110 నిర్ణయించడం రైతులను మోసం చేయడమేనని ఆయన అన్నారు. ప్రభుత్వాలు రైతుల కష్టాలను పట్టించుకోవడం లేదని, దీనిపై దేశవ్యాప్త పోరాటాలకు రైతాంగం సిద్ధమవుతోందని అన్నవరపు సత్యనారాయణ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రవికుమార్ నాయకులు పాల్గొన్నారు.

## సిపిఐలో 40 కుటుంబాలు చేరి పేద కుటుంబాల సంక్షేమమే సిపిఐ అజెండా

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా**

**లక్ష్మీ ్మదేవిపల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త:**



లక్ష్మీ ్మదేవిపల్లి మండలం ఉమ్మడి బంగారుచెలక పంచాయతీ పరిధిలోని లక్షి ్మపురం గ్రామపంచాయతీ పరిధిలోని పలుగ్రామాల నుంచి 40కుటుంబాలవారు శుక్రవారం రాత్రి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సమక్షంలో సిపిఐలో చేరారు. ఆర్లగండి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో లక్ష్మీ ్మపురం పంచాయతి మాజీ సర్పంచ్ వర్ష వసంత్, మాజీ ఉప సర్పంచి బాడిశ మోహనరావు, గ్రామపెద్దలు శంకర్, తాటి రాంబాబు, గోపాల్, సూర్య ప్రకాష్, నరేష్ తదితరులకు ఎర్ర కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జరిగిన సమావేశంలో సాబీర్ పాషా మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీలో నివసిస్తున్న ఆదివాసీ కుటుంబాలకు సిపిఐలో అండ అని, వారికి అండగా నిలబడి సమస్యల పరిస్కారంకోసం కృషి చేస్తుంది ఎర్ర జెండానేని అన్నారు. సిపిఐ పట్టణాలకే పరిమితమై ఉండదని, పేదలు ఏ మారుమూల నివసించిన వారి సంక్షేమ భాధ్యతను సిపిఐ మోస్తుందన్నారు. పేదకుటుంబాల సంక్షంకోసమే సిపిఐ పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఏజెన్సీ గ్రామాలపై ప్రేత్యేక ద్రుష్టి సారించి అభివృద్ధికి బాటలు వేస్తున్నారని, గత నాయకులు మారుమూల పల్లెలను పట్టించుకోకుండా మొకం చాటేసిన పరిస్థితులను గుర్తించిన ఏజెన్సీ ప్రజలు సిపిఐవైపు ఆకర్షితులవుతున్నారన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి దీటి లక్ష్మీ ్మపతి, మండల నాయకులు దార శ్రీనివాసరావు, కంటెం సత్యనారాయణ, జోగా రామయ్య, పారిపర్తి రాజు, జోగ రాజబాబు, రామస్వామి, పుల్లయ్య, కార్తీక్, నవీన్, మోహన్ ముత్తయ్య, రాజు, చంద్రం తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ జితేష్

**పాల్వంచ టౌన్, అక్టోబర్ 11 ప్రభాతవార్త:**



పాల్వంచ సహకార సంఘం కార్యాలయాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్ శనివారం సందర్శించారు. రైతుల వద్ద నుండి పాల సేకరణ కేంద్రం, విజయ డైరీ ద్వారా కేంద్ర ఏర్పాటు, సొసైటీ భవన పరిశీలన చేశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు, డీసీఎంస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు తోపాటు పాలకవర్గం సభ్యులు రైతు సమస్యలపై కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ ప్రెసిడెంట్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుడగం రామమోహనరావు, కనగాల నారాయణరావు, సీఈఓ లక్ష్మీ ్మనారాయణ, లక్షి ్మ, రురల్ ఆర్ ఐ నళిన్ కుమార్,

## రహదారిపై గుంతలను పూడ్చిన యువకులు

**లక్ష్మీ ్మదేవిపల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త:**



మండలం లోని ముర్రేడు వాగు బ్రిడ్జి పై ఏర్పడిన భారీ గుంతలతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోజు పలు వాహనదారులు గుంతలో పడి ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకునే వారే కరువయ్యారు ఈ విషయమై పలు పత్రికలలో అనేకసార్లు ప్రచురించిన అధికారుల నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో విలేఖరి యాకుబ్ పాషా మరియు లోతువాగు యువకులు అయినా బొమ్మగాని శ్రీకాంత్,పాషా, బన్నీ,సూర్య, శ్రీధర్,నితిన్,మనోజ్, చొరవ తీసుకొని బ్రిడ్జ్ పై ఉన్న భారీ గుంతలను సిమెంటు కాంక్రీట్ తో పూడ్చి వేశారు. ప్రమాదాలు జరగకుండా తాత్కాలిక చర్యలు చేపట్టినందుకు వాహనదారులు, ప్రయాణికులు అభినందనలు తెలిపారు.

## కోతుల బెడదను అరికట్టాలి

**- రైతు సుబ్బారెడ్డిని పరామర్శించిన కొత్వాల**

**పాల్వంచ రూరల్ ,అక్టోబర్ 11 ప్రభాతవార్త:**

పాల్వంచ మండలం పరిధిలోని నారాయణరావుపేట గ్రామానికి చెందిన కొల్లు పెద్ద సుబ్బారెడ్డి కోతుల దాడిలో తీవ్రంగా గాయపడ్డారు. పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం ఆయన కుమారుడు కొల్లు ప్రభాకర్ రెడ్డి గృహంలో విశ్రాంతి పొందుతున్న సుబ్బారెడ్డిని శనివారం రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పరామర్శించారు. ఆరోగ్యం విషయమై అడిగి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స కోసం ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ రాంప్రసాద్ తో ఫోన్లో మాట్లాడారు.

**- కోతుల సమస్యను అరికట్టాలి: కొత్వాల**

పాల్వంచ మండలంలోని అన్నీ గ్రామాల్లో కోతుల బెడద ఎక్కువైందనీ, పంట పొలాలను ద్వంసం చేస్తున్నాయని, మనుషులను కురుస్తున్నాయని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనీ, తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి కోతుల నియంత్రణ చర్యలు చేపట్టాలని కొత్వాల అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు ఈఎస్‌వీ ఆర్ కే ఆచార్యులు, షేఖ్ గద్దర్ బాషా, కొల్లు ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# పట్టిన ఎర్రజెండాను తుది వరకు వదలని సంజీవరావు

- కులవివక్ష పైన పోరాటాలు నిర్వహించిన ఆణిముత్యం
- బిజెపి పాలనలో రాజ్యమేలుతున్న కులవివక్షత, ప్రజా పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలి
- సంజీవరావు సంస్మరణ సభ
- రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు
- జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు
- మధిర నియోజకవర్గం కార్యదర్శి మడిపల్లి గోపాలరావు
- కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి నందిపాటి మనోహర్

అక్టోబర్ 11 ప్రభాతవార్త ఎర్రుపాలెం:



ఎర్రజెండా ఆశయాలకు నికరంగా ని లబడి కమ్యూనిస్టుగా తాను నమ్ముకున్న సిద్ధాంతాలకు కట్టుబడి పట్టిన ఎర్రజెండాను తుది వరకు వదలక ముందుకు సాగుతూ తనువుచాలిం చిన ఎర్రబిడ్డ కామ్రేడ్ సగుర్తి సంజీవ రావు ఈరోజు మన మధ్య లేకపోవ డం చాలా బాధాకరమని సిపిఎం పార్టీకి తీరని లోటని సిపిఎం పార్టీరాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు పేర్కొన్నారు.మండ ల పరిధిలోని పెగళ్లపాడు గ్రామంలో శనివారం సంజీవరావు సంస్మరణ స భను నిర్వహించారు.తొలుత పార్టీ నాయకులతో కలిసి సంజీవరావు చి త్రపటానికి పూలమాలలు వేసిజోహా ర్ సంజీవరావు... సాధిస్తాం నీ ఆశ యాలను... వర్ధిల్లాలి ఎర్రజెండాఅని నినాదాలు చేశారు.అనంతరం జరిగి న సంతాప సభకు మండల కార్యద ర్శి మద్దాల ప్రభాకర్ రావు అధ్యక్షత నిర్వహించారు.ఈ సందర్భంగా సు దర్శన్ రావు మాట్లాడుతూ కేవీపీఎ స్ మండల నాయకుడుగా, సిఐటి యు మండల ఆర్గనైజర్ గా పార్టీ త నకు అప్పగించిన ప్రతి పనిని కాదన కుండా బాధ్యతగా నిర్వహించారని అన్నారు.పెగళ్లపాడు గ్రామంలో ఎ మ్మార్పీఎస్ బలంగా ఉన్న రోజులలో సిపిఎం పార్టీ నాయకుడిగా పార్టీని నిలబెట్టడంలో ఎంతో కృషి చేశారని అన్నారు.కులం నుండి బహిష్కరిస్తా నని బెదిరించిన ఎక్కడ జంక లేదని ఎర్రజెండాతోనే ఉంటానని కట్టుబడి న ఆణిముత్యం అన్నారు.కులవివ క్షత పైన కెవిపిఎస్ ఆధ్వర్యంలో పో రాటాలు నిర్వహించిన నాయకుడు అన్నారు.దేశానికి బిజెపి పాలనలో దళితుల పైన దాడులు జరుగుతు న్నాయని కుల వివక్షత రాజ్యమేలు తుందని బుల్డోజర్ రాజ్యాన్నిగనడు స్తుందని విమర్శించారు.భారత దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కో ర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గ వాయిపై న్యాయవాది రాకేష్ కిషోర్ బూటు విసిరేందుకు ప్రయత్నించార ని,సనాతన ధర్మానికి మద్దతుగా ని నాదాలు చేశారని బిజెపి కులమతో న్మాదాలను పెంచి పోషిస్తుందని వి మర్శించారు.జరిగిన ఈ సంఘటన పై దేశంలో చర్చ నడుస్తుండగానే మానవ హృదయాలను కదిలించే మరో వార్త హర్యానాలో ఏపీకి చెంది న ఐపిఎస్ అధికారి వై పూరన్ కు మార్ ఆత్మహత్య పోలీస్ వ్యవస్థలో దాగివున్న కులాధిపత్యాన్ని బహిర్గ త పరిచిందని అన్నారు.ఒక ఉన్నత స్థాయి పోలీస్ అధికారి రాజ్యాంగా న్ని కాపాడవలసిన బాధ్యత కలిగిన అధికారి పైనే కుల ఆధారిత వివక్ష, అధికారిక దౌర్జన్యం,అవమానం



జరు గుతుంటే మానసిక వేధింపులకు త ట్టుకోలేక 9 పేజీల సూసైడ్ నోటు వ్రా సి ఆత్మహత్య చేసుకోవడం కులవివ క్ష ఎంతగా రాజ్యమేలుతుందో అర్థ మవుతుందని అన్నారు. కులవివక్ష త ముందు అందరూ సమానమేనని ఈ సంఘటన తేటపరుస్తుందని అ న్నారు.ఒక ఐపీఎస్ అధికారి కులం బారిన పడి ప్రాణాలు తీసుకుంటేసా ధారణ ప్రజలకు న్యాయం ఎక్కడ దొరుకుతుందని ప్రశ్నించారు.దేశం లో కుల వివక్షత ఉందని దానికి వ్య తిరేకంగా కెవిపిఎస్ ఆధ్వర్యంలో ని ర్వహించిన పోరాటాలలో, సర్వేలలో సంజీవరావు పాల్గొన్నారని తెలిపా రు.మానవాళికి విముక్తి చూపించేది ఎర్రజెండా మాత్రమేనని కడవరకు ఆ ఎర్రజెండా నీడలో పనిచేసిన ప్రతి ఒక్కరూ ధన్యజీవులని వారిలో ఒక రు సంజీవరావు అని అన్నారు.ఆ యన ఆశయ సాధనకు పార్టీ అభి వృద్ధికి కలిసికట్టుగా పని చేద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.కు టుంబానికి సానుభూతిని తెలిపా రు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జి ల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈనాడు సంజీవరా వు మనతో లేకపోవడం చాలా విచా రకరమని అన్నారు.మండలంలో పా ర్టీ నిర్వహించే ప్రతి కార్యక్రమంలోపా ల్గొనే వాడని తాను తీసుకున్న పార్టీ బాధ్యతలను సైనికుడిగా పని చేశా రని అన్నారు.మండలంలో మట్టిమా ఫియా ఆగడాలకు అడ్డుకట్ట వేసేం దుకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ని ర్వహించిన జమలాపురం పాదయా త్రలో చాలా కష్టపడ్డాడు అన్నారు. పార్టీ కష్టాలలో ఉన్నా కుటుంబం ఆ ర్థికంగా దెబ్బతిన్న ఎన్ని వత్తుడులు వచ్చినా ఎత్తిన జెండాను దించక ఎ ర్రజెండా కోసం నికరంగా పనిచేశార ని అన్నారు.పెట్టుబడిదారీ వర్గం ప్ర పంచాన్ని దోచుకుంటుందని ప్రజల పైన భారాలు మోపుతున్నారని అ న్నారు.తెరమరుగైపోయినాపాసిజం మరో రూపంలో రాబోతుందని పాసి జంని త్రిప్పి కొట్టడానికి కమ్యూనిస్టు లు సిద్ధం కావాలన్నారు.ప్రజా ఉద్య మాలు ప్రభలం కాబోతున్నాయని దోపిడి వర్గాలకు వ్యతిరేకంగా పనిచే యటానికి ప్రజల సిద్ధంగా ఉండాల న్నారు.సంజీవరావు ఆశయాలను పునికి పుచ్చుకొని ప్రతి కార్యకర్త ముందుకు సాగాలన్నారు.సంజీవ రావు కుటుంబానికి ఏ అవసరం వ చ్చినా పార్టీ అండగా ఉంటుందని అ న్నారు.సంతాప సభ లో పలువురు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మ ధిర నియోజకవర్గ కార్యదర్శి మడి పల్లి గోపాలరావు,జిల్లా కమిటీ స భ్యులు దివ్వెల వీరయ్య,శీలం నర సింహారావు,కెవిపిఎస్ జిల్లా కార్యద ర్శి నందిపాటి మనోహర్,మంద సై దులు,పడకంటి మురళి,పాపినేని రా మనర్సయ్య,బిసి సంఘం జిల్లా నా యకులు గవరరాజు రాములు, మం డల కమిటీ సభ్యులు నల్లమోతుహ నుమంతరావు,గామాసు జోగయ్య, దూదిగం బసవయ్య,నాగలవంచవెం కట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.



# క్యాన్సర్ రోగికి బిఎల్ఎఫ్ ఆర్థిక సాయం

దుమ్ముగూడెం ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని పైడాకులమడుగు గ్రామంలో గల కుంజా లక్ష్మి అనే మహిళ గత కొంత కాలంగా కాలేయానికి సంబంధించిన క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుంది.హైదరాబాద్ లోని బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రికి మళ్ళీ వెళ్లాల్సి ఉండగా దారి ఖర్చులకు డబ్బులు లేక రోజూ వాయిదా పడుతుంది. ఈ తరుణంలో బ్యూటిఫుల్ లైఫ్ ఫౌండేషన్ సపోర్టర్ కుంజా నాగార్జున తన కష్టం గురించి బిఎల్ఎఫ్ నిర్వాహకుల దృష్టికి తీసుకొని రాగా బిఎల్ఎఫ్ సభ్యులందరి తరపున రూ.2000లను చిరు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా బిఎల్ఎఫ్ ఉపాధ్యక్షుడు కణితి రాజు మాట్లాడుతూ... క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న



లక్ష్మి మెరుగైన వైద్యానికి దాతలు మానవత్వంతో చేయి అందించాలి అని దాతలకు పిలుపునిచ్చారు.సాయం చేయదలచిన వారు లక్ష్మి వాళ్ళ అక్క కొడుకు కుంజా నాగార్జున 6302920445 అనే నెంబర్ కి సంప్రదించగలరని మనవి చేసారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఎఫ్ సభ్యులు తుర్రం రాజారావు,గొంది శ్రీరాములు,కుంజా నాగార్జున,ఇర్ప శ్రీను,శ్యామల వీరాస్వామి, శీలం బాలకృష్ణ,పైడాకులమడుగు తదితరులు పాల్గొన్నారు.




# చర్చిని కూల్చిన దుండగులను కఠినంగా శిక్షించాలి: కాంగ్రెస్ పార్టీ..

బోనకల్, ప్రభాతవార్త:



గోవిందపురం(ఎల్) గ్రామంలో లక్ష్మీపురం రెవిన్యూ లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ సమీపంలో 401 ప్రభుత్వ భూమి లో కొత్తపల్లి రాంబాబు గత మూడు సంవత్సరాల నుంచి రేకుల షెడ్ నిర్మించుకొని సంఘం ఏర్పాటు చేసుకొని ప్రార్థన నిర్వహిస్తున్నాడు అక్కడ కాంక్రీట్ తో శిలువను కూడా నిర్మించుకున్నాడు గురువారం రాత్రి 9:30 సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు జెసిబి సాయంతో వచ్చి అక్కడున్నటువంటి ఏసుప్రభు సిలువను రేకుల షెడ్డు ను ధ్వంసం చేశారు సిలువను ఎన్ఎస్పి కాలంలో వేయడం జరిగింది ఈ సంఘటనలు జరగడం దురదృష్టకరం ఈ గ్రామం అసలే సమస్యాత్మక గ్రామముగా ఉన్నది ఇలాంటి చర్యలు శాంతి భద్రతలు విఘాతం కల్పించడానికి కొంతమంది సంఘ విద్రోహ శక్తులు ఇలాంటి సంఘటన ప్రోత్సహిస్తుంది ఈ సంఘటనలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది ఇలాంటి సంఘటనను ప్రోత్సహించిన దోషులను కఠినంగా శిక్షించాలని పోలీస్ శాఖ వారిని అధికారులను కోరుకుంటున్నాము

# భూ పోరాట యోధురాలు సున్నం సీతమ్మ మృతి పట్ల దిగ్భ్రాంతి

- ఎర్ర జెండా కప్పి నివాళులు అర్పించిన సిపిఎం నాయకులు

దుమ్ముగూడెం ప్రభాతవార్త :


గత కొంతకాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన అమరజీవి కామ్రేడ్ సున్నం సీతమ్మ మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దుమ్ముగూడెం మండలం కొత్తపల్లి గ్రామం వద్దగల అను నివాసానికి వెళ్లి పార్థివదేహానికి సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ రేసు పెద్ద వీరస్వామి సిపిఎం పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. అనంతరం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ... దుమ్ముగూడెం మండలంలో కొత్తపల్లి గ్రామపంచాయతీ పరిధిలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన భూ పోరాటాలలో ముందుండి ఫారెస్ట్ అధికారులను ఎదిరించి పోరాడినా యోధురాలు సీతక్క అని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.ఈ ప్రాంతానికి అనేకమందికి పోడు భూములకు పట్టాలు రావడం కోసం అనేక ఉద్యమాల పోరాటాల్లో రాడుదేలిన నాయకురాలు అని,వరంగల్ సబ్ జైల్ జీవితం గడిపిన దీరవనిత సీతక్క స్ఫూర్తితో భవిష్యత్తు ఉద్యమాలు పోరాటాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం సీతమ్మ కుటుంబ సభ్యులందరికీ ప్రగాఢ సానుభూతి ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ, సిపిఎం మండల నాయకులు సరియం కోటేశ్వరరావు, సీతమ్మ అన్నదమ్ములు ఇర్ప చలపతి, వీర్రాజు, గ్రామ పటేల్ కొరస రాము, కోనబోయిన రామారావు, కారం రాజులు, అపక



# ఎవరైనా సరే భయపడం.. బెదరం..!

- ఇష్టరాజ్యాంగ రోడ్డు మీదే వ్యాపారం
- కూరగాయలను విక్రయిస్తూ మున్సిపల్ నిబంధనలకు తూట్లు
- బిగ్గరగా అరుస్తూ వ్యాపారం చేయడంతో రోడ్డుమీదకి పరుగులు పెడుతున్న పశువులు
- గంజాయి మత్తులో తగుతున్న యువతతో వెంటాడుతున్న మరో భయం
- హై స్పీడ్ బైక్‌తో దూసుకోస్తూ మత్తులో ఇతర వాహనాలను ఢీకొడుతూ ప్రాణాలకు సంకటం
- పట్టణ నడిబొడ్డున ఉన్న పెట్రోల్ బంక్ సందులు జోరుగా బెల్టు షాపు వ్యాపారం
- అర్ధరాత్రిలు ఆల్కహాల్ దొరుకుతుండడంతో నిషా మత్తులో జోగుతున్న యువత
- పోలీసులు, మున్సిపల్ అధికారులు, ఎక్సైజ్ శాఖలు నియంత్రించాలని ప్రజల వినతి

ఇల్లందు రూరల్ అక్టోబర్ 11 ప్రభాతవార్త ; ఎవరైనా సరే భయపడం, బెదరం.. మా ఇష్టం వచ్చినట్లు వ్యాపారం చేసుకుంటాం.. బిగ్గరగా అరుస్తాం.. మున్సిపల్ అధికారులైనా సరే చూసి చూడనట్లు పోతున్నారు.. మిగతా వారిని పట్టించుకోం.. మేము అరుస్తూ విక్రయించుకుంటున్న కూరగాయలకు పశువులు పరుగులు పెట్టి వాహనాలు ప్రమాదాలు జరిగితే మాకేంటి.. మాకు కావాల్సింది పైసలు.. ఇది కూరగాయలను రోడ్డు మీద విక్రయించుకునే వారి వాయిస్.. పట్టణ నడిబొడ్డున ఉన్న పెట్రోల్ బంకు సందులో విచ్చలవిడిగా మద్యం విక్రయిస్తున్నారు.. అడిగితే మేము ఎవరికీ ఏమి ఇవ్వాలో వారికి అవి ఇస్తున్నాం.. పగలు ,అర్ధరాత్రిలు వ్యాపారం నిర్వహించుకుంటాం.. మా కష్టమర్లు మా దగ్గరికి వస్తారు.. వారిని నిరాశ పరచలేం.. ఇది ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా ఉన్న సరే మేము ఏం చేయాలి.. అందరూ సక్రమంగా ఉన్నారా, ఎవరికి చెప్పుకుంటారు చెప్పుకోండి.. ఇవన్నీ మాకు గత కొన్ని సంవత్సరాలుగా అలవాటే.. ఇది మద్యం విక్రయిస్తున్న వారి వాయిస్.. మరో దానిపై దృష్టి పెడితే.. గంజాయి మహమ్మారికి యువత బలైపోతున్నారు.. పోలీసులు ఎన్నిసార్లు దాడులు చేసిన, నియంత్రిస్తున్న సరే గంజాయి రవాణాను అదుపు చేయడంలో విఫలమవుతున్నారు.. ప్రతి సందులో గంజాయిని యువత సేవిస్తూ ద్విచక్ర వాహనాలు మత్తులో జోగుతూ స్పీడుగా వెళ్లి ఇతర వాహనాలను ఢీకొడుతూ గాయపరుస్తున్నారు.. ప్రజలు వారిని పట్టుకుని అడుగుతున్న,తంతున్న సరే వారి వైఖరి మారడం లేదు.. గంజాయి విక్రయాలు ఆగడం లేదు.. ఇల్లందు ప్రజలకు ఈ మూడు చాలా తలనొప్పిగా మారాయి.. మున్సిపల్, ఎక్సైజ్, పోలీస్ శాఖలకు ఇవి సవాళ్లుగా మారాయి.. వివరాల్లోకి వెళితే.. ఇల్లందు పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలకు పై మూడు కారణాలు ప్రధానంగా గందరగోళంతో పాటు భయాందోళనకు గురిచేస్తున్నాయి. రైతులు తమ వంట పొలాల్లో పండించుకున్న పంటలను




నేరుగా ఇల్లందు పట్టణానికి తీసుకువచ్చి అనుకున్న ధరలకు విక్రయిస్తున్నారు. కానీ వీరి వల్ల రోడ్డు మీద వచ్చి పోయే వాహనాలు ప్రమాదాల గురవుతున్నాయి. కూరగాయల విక్రయాల కోసం వీరు బిగ్గరగా అరవడంతో దగ్గరలో ఉన్న పశువులు ఆవులు, గేదలు , కుక్కలు రోడ్డుపైకి అకస్మాత్తుగా పరుగులు పెడుతున్నాయి. దీంతో వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. చిన్నారులు ,విద్యార్థులు, ఆడవాళ్లు భయాందోళనలకు గురవుతున్నారు. రోడ్డుమీద విక్రయిస్తున్న వ్యాపారంతో అప్పుడప్పుడు ఆవులు వచ్చి మేత కోసం ఉరుకులు పరుగులు పెడుతున్నాయి. అడ్డు అదుపు లేకుండా రోడ్డు మీద పరుగులు పెడుతుండడంతో ఎవరిని పొడుస్తాయోనని పాదా చారులు వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. పట్టణ నడిబొడ్డున ఉన్న పెట్రోల్ బంకు సందులో మోడల్ కూరగాయల మార్కెట్ వద్ద బెల్టు షాపుల్లో మద్యం విచ్చలవిడిగా విక్రయిస్తున్నారు. పగలు రాత్రి తేడా లేకుండా వచ్చిన కస్టమర్లకు అధిక ధరలకు మద్యం విక్రయాలు జరుపుతూ ఆ దారి గుండా వచ్చి పోయే ప్రజలకు ఆ సౌకర్యం కలిగిస్తున్నారు. కొంతమంది అక్కడే మద్యం సేవిస్తూ గలాటా సృష్టిస్తూ రాకపోలు సాగించే మహిళలు భయపడే విధంగా బిగ్గరగా అసభ్య పదజాలంతో మాట్లాడుకుంటున్నారు. ఆ సందులోనే పట్టణంలో పేరుగాంచిన ప్రసూతి వైద్యశాల ఉండడంతో పాటు అన్ని ఆసుపత్రులు అక్కడే ఉన్నాయి. రోగులు తమ వారిని ఆ దారి గుండా స్నత్రులకు తీసుకెళ్తూ తీవ్ర అసహనానికి గురవుతున్నారు. సాయంత్రం 8 గంటలు దాటితే చాలు మద్యం విక్రయాలు జోరందుకుంటున్నాయి. తెల్లవారు జాము నాలుగు గంటల వరకు మద్యం ఇక్కడ అందుబాటులో ఉంటుందంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. మరో మహమ్మారి గంజాయితో యువత తమ భవిష్యత్తుతో పాటు ఆరోగ్యాన్ని దెబ్బతీసుకుంటున్నారు. గంజాయి అందుబాటులో లేకపోతే టైర్లకు అతికించే బోనో ఫిక్స్ ను వాడుతూ మత్తులో తూగుతున్నారు. యువత గంజాయి సేవిస్తూ జోరుగా బైకులను నడుపుతూ కుటుంబ అవసరాల కోసం పట్టణానికి వచ్చిన వారిని ఢీకొడుతూ ప్రాణ సంకటానికి కారణం అవుతున్నారు. కొద్దిరోజుల క్రితం పట్టణ నడిబొడ్డులో ప్రముఖ బిర్యానీ వ్యాపార నిర్వహించే యజమాని తండ్రికి గంజాయి మత్తులో ఉన్న యువకుడు బలంగా బైకుతో ఢీకొట్టడంతో మెదడు చిట్లి రక్తస్రావం కాగా ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ పరీక్షించిన వైద్యులు వృద్ధుడి ఆరోగ్యం సీరియస్ గా ఉందని హైదరాబాద్కు తీసుకెళ్లాలని కుటుంబ సభ్యులకు సూచించారు. ఆ వ్యక్తి ఇప్పటికీ మంచానికి పరిమితం కావడం గమనార్హం. ఇలాంటి సంఘటనలు వారానికి రెండు మూడు సార్లు జరుగుతున్న పోలీస్ శాఖగంజాయి బ్యాచ్‌పై చర్యలు తీసుకోవడం లేదు అనే వాదన ప్రజల నుండి బలంగా వినబడుతుంది. రోడ్డు మీద కూరగాయల విక్రయాలు, మద్యం విక్రయాలు, గంజాయి రవాణా విక్రయాలు ఈ మూడింటి పై మున్సిపల్ ఎక్సైజ్ పోలీస్ శాఖలు చర్యలు తీసుకోకపోతే మున్ముందు మరిన్ని ప్రమాద సంఘటన సంబంధించి ప్రమాదం ఉందని ప్రజలు తెలియజేస్తున్నారు. ఈ మూడు శాఖలు

# వరల్డ్ మెంటల్ హెల్త్ డే సందర్భంగా మెగా ర్యాలీ

భద్రాచలం టౌన్ ప్రభాతవార్త : వరల్డ్ మెంటల్ హెల్త్ డే సందర్భంగా శనివారం భద్రాచలంలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా ర్యాలీ సిఆర్పిఎఫ్ 141 బెటాలియన్ అధికారులు,బలగాలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. సిఆర్పిఎఫ్ క్యాంప్ నుంచి కాలేజ్ సెంటర్ వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ మదన్మోహన్ మాట్లాడుతూ ... ప్రస్తుతం సమాజంలో అన్ని శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు చిన్న విషయాలకి ఒత్తిడి కి గురవుతున్నారని అన్నారు.ప్రపంచవ్యాప్తంగా స్ట్రెస్నెస్ వల్ల అనేక మరణాలు సంభవిస్తున్నాయని ఆత్మహత్యలు జరుగుతున్నాయని తెలిపారు. దీంతో ప్రపంచవ్యాప్తంగా లయన్స్ క్లబ్ ప్రజలందరికీ మానసిక ఒత్తిడి మీద అవగాహన కలిగించేందుకు ర్యాలీలు వివిధ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ వ్యాప్తంగా ప్రజలను మానసికంగా ప్రశాంతంగా ఉంచడానికి ఈ ర్యాలీ సహాయపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ గవర్నర్ లయన్స్ క్లబ్, రాజేష్ యాదవ్ సెకండ్ ఇన్




కమాండెంట్ 141 సిఆర్పిఎఫ్ బెటాలియన్, డాక్టర్ రాజశేఖర్ పిల్లల వైద్య నిపుణులు, కమల లయన్స్ క్లబ్ అధ్యక్షులు భద్రాచలం తదితరులు పాల్గొన్నారు.

# లక్షల ఏళ్ల నాటి ఏనుగు అవశేషాలతో ప్రత్యేక పెవిలియన్

- హైదరాబాద్ మ్యూజియంలో సింగరేణి పెవిలియన్ ప్రారంభం
- ప్రారంభించిన సీఎండీ ఎన్.బలరామ్

కొత్తగూడెం, అక్టోబర్ 11 ప్రభాతవార్త:



సింగరేణి మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గని తవ్వకంలో సందర్భంగా లభ్యమైన 110 లక్షల సంవత్సరాల నాటి స్టెగోడాన్ జాతి ఏనుగు దంతాల అవశేషాలు, డైనోసార్ కాలానికి చెందిన శిలాజ కలపను పొందుపరుస్తూ బిర్లా సైన్స్ సెంటర్ లో ఏర్పాటు చేసిన సింగరేణి పెవిలియన్ను శనివారం సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, జి.పి. బిర్లా పురావస్తు, ఖగోళ, వైజ్ఞానిక సంస్థ ఛైర్‌పర్సన్ నిర్మల బిర్లా ప్రారంభించారు. నాలుగేళ్ల క్రితం రామగుండం1 ఏరియాలో మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గని లో మైనింగ్ కార్యకలాపాలు జరుపుతున్న సందర్భంగా రెండు భారీ ఏనుగు దంతాలు, దవడ ఎముకలు శిలాజ రూపంలో లభ్యమయ్యాయని సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. ఇది గోదావరి పరివాహక ప్రాంతంలో 110 లక్షల సంవత్సరాల క్రితం సంచరించిన అనంతరం అంతరించిపోయిన స్టెగోడాన్ జాతికి చెందిన ఏనుగు అవశేషాలుగా శాస్త్రజ్ఞులు గుర్తించారని, చరిత్ర పూర్వ యుగానికి చెందిన ఈ అవశేషాలను ప్రజలు, విద్యార్థులు వీక్షించడానికి అనువుగా ప్రతిష్టాత్మకమైన బిర్లా సైన్స్ సెంటర్లో ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందని సీఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. ప్రజల్లో శాస్త్రీయ దృక్పథమైన ఆలోచనను కలిగించేందుకు విశేషమైన కృషి చేస్తున్న బిర్లా సైన్స్ సెంటర్ కు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. దేశం కోసం బిర్లా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ విజ్ఞాన కేంద్రాలు విద్యార్థుల మేథో శక్తిని పెంచడానికి దోహదపడుతున్నాయి. ఈ సందర్భంగా బి.ఎం. బిర్లా ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ కె.మృత్యుంజయ రెడ్డి మాట్లాడుతూ... ప్రాచీన కాలంనాటి ఒక గొప్ప చారిత్రక ఆనవాలును సింగరేణి సంస్థ భద్రపరిచి, తమకు అందించడం పై సంతోషం వ్యక్తం చేశారు. ఆదిలాబాద్ జిల్లాలో గతంలో లభ్యమైన భారీ డైనోసార్ ఎముకలతో బిర్లా మ్యూజియంలో డైనోసార్ అస్థిపంజరాన్ని పునఃప్రతిష్ఠించామని, దాదాపు అదే కాలంలో సంచరించిన స్టెగోడాన్ ఏనుగు అవశేషాలు సింగరేణి ద్వారా లభించగా వీటిని డైనోసర్ పెవిలియన్ పక్కనే ఏర్పాటు చేశామని తెలియజేశారు.

### - నాటి ఏనుగు దంతాలు ఎలా దొరికాయి అంటే....

రామగుండం1 ఏరియా పరిధిలో గోదావరి నదికి పక్కన నాలుగేళ్ల క్రితం మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గని క్వారీ తవ్వుతున్న సందర్భంగా పొడుగాటి కొమ్ముల మాదిరిగా ఉన్న నాలుగు శిలాజాలను గుర్తించారు. ఇవి పాతకాలం నాటి జంతు అవశేషాలుగా భావించి ఉద్యోగులు యాజమాన్యానికి తెలియజేశారు. యాజమాన్యం వారు వీటిని పరిశోధకులకు చూపించగా ఇవి సుమారు 110 లక్షల సంవత్సరాల క్రితం ఈ ప్రాంతంలో జీవించి, 6000 సంవత్సరాల క్రితం భూమి నుంచి అంతరించిపోయిన స్టెగోడాన్ జాతి ఏనుగు దంతాలు అని గుర్తించారు. సాధారణంగా ఇప్పటి ఏనుగు దంతాలు రెండు లేదా మూడు అడుగుల పొడవు మాత్రమే ఉంటుండగా, నాటి ఏనుగు దంతాలు సుమారు 12 అడుగుల పొడవు వరకు ఉండేవని, ఏనుగు 13 అడుగుల ఎత్తు, 12.5 టన్నుల బరువు కలిగి ఉండేదని తెలిపారు. ఈ స్టెగోడాన్ జాతి ఏనుగుల అవశేషాలు గతంలో నర్మదా నది ఉపనది ప్రాంతంలోనూ, ప్రపంచంలో నాలుగైదు ప్రదేశాల్లో మాత్రమే లభించాయి. సింగరేణిలో లభ్యమైన స్టెగోడాన్ జాతి ఏనుగు దంతాలలో ఒక జత దంతాలను బిర్లా మ్యూజియం వారికి తాజాగా అందజేయగా, మరొక జత దంతాలను నెహ్రూ జూలాజికల్ పార్క్ వారికి గతంలోనే సింగరేణి

# కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ

**ఖమ్మం అర్బన్, అక్టోబర్ 11(ప్రభాతవార్త) :**

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకుస్థానిక 51 మరియు 58 వ డివిజన్ల లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ ✓ చెక్కులు పంపిణీ చేశారు. శనివారం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ , పాలనాధికారి శ్రీనివాసరావుచేతుల మీదుగా కళ్యాణ్ లక్ష్మి ✓ లబ్ధిదారులకు చెక్కలు అందజేశారు . ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఇన్ చార్జ్ జిల్లా కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు, నాంపల్లి శంకరయ్య, బిక్కసాని చారి, కందుల శంకర్, బత్తుల శ్రీను, చెరుకూరి సత్యనారాయణ ఉష మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు..






## విజయవంతం అయిన ఐలు న్యాయవాదుల సెమినార్

**ఖమ్మం లీగల్ ప్రభాతవార్త:**

ఐలు (ఆల్ ఇండియ లాయర్స్ యునియన్) ఆధ్వర్యంలో శనివారం ఖమ్మం పట్టణం ఎన్. ఎస్.టి రోడ్డు లో ఉన్న జి.ఎమ్.ఆర్ ఫంక్షన్ హాల్ లో ఐలు ఖమ్మం జిల్లా మరియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన న్యాయవాదుల శిక్షణా తరగతులు మఖ్య అతిధిగా గా గౌరవ హైకోర్టు మాజి జడ్జి డాక్టర్ బి. శివ శంకర్ రావు, హాజరైనారు. ఈకార్యక్రమంలో తెలంగాణ బార్ కౌన్సిల్ అధ్యక్షుడు ఏ. నర్సింహారెడ్డి, వెంపటి అపర్ణ, రెండవ అధనపు జిల్లా న్యాయమూర్తి ఖమ్మం, తెలంగాణా బార్ కౌన్సిల్ సభ్యుడు కొల్లి సత్యనారాయణ, ఐలు ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ఎన్ నవీన్ చైతన్య , కార్యదర్శి చింతనిప్పు వెంకట్, ఐలు పట్టణ అధ్యక్షుడు పబ్బతి రామబ్రహ్మం, కార్యదర్శి పాగోలు కిషోర్ బాబు, ఐలు సెంట్రల్ కమిటీ సభ్యులు ఏడునూతల శ్రీనివాసరావు, మందడపు శ్రీనివాసరావు, ఐలు జిల్లా నాయకులు పలివెల శ్రీలక్ష్మి ✓, రీ. రామలక్ష్మి ✓, మీసాల వెంకటేశ్వరరావు, అన్నారపు వెంకటేశ్వరరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, తొండపు వెంకటేశ్వరరావు, కార్యదర్శి గద్దల సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గుండె నిండా గంపెడాశలు..!

**- యువతకు హస్త చేయుత అందేనా**

**- రాజీవ్ యువవికాసం అమలుపై సర్వత్రా చర్చ**

**- జూన్ రెండున మంజూరు పత్రాలు ఇస్తామని ప్రభుత్వం కీలక ప్రకటనలు**

**- నేటికీ ఎలాంటి స్పష్టత లేకపోవడంతో నిరాశ, నిస్పృహాలో యువత**

**ఇల్లందు రూరల్ అక్టోబర్ 11 ప్రభాతవార్త :**

ఉద్యోగం లేక ఉన్నత చదువులు చదివినా సరైన ఉద్యోగం రాక చాలా మంది యువత ఖాళీగా ఉంటున్నారు. కొంతమంది దొరికిన పనిచేసుకుంటూ జీవనాధారం పొందుతున్నారు. దేశానికి వెన్నెముక లాంటి యువత వద్ద కనీసం పట్టుమని పదివేలు కూడా నగదు ఉండకపోవడం విచారకరం. ఎవరిని అడిగినా కూడా వెయ్యి రూపాయలు సహాయం చేసేందుకు స్తోమత లేని రోజులు. ఇటువంటి సమయంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక ప్రకటన జారీ చేసింది. నిరుద్యోగులు భయపడాల్సిన అవసరం లేదని ఉద్యోగం కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి కోసం ఎస్సీ, ఎస్టీ ,బీసీ ,మైనార్టీ వర్గాలకు చెందిన యువతకు రూ. 4 లక్షల వరకు సబ్సిడీపై రుణాలు మంజూరు చేస్తున్నామని, శివత దరఖాస్తులు చేసుకోవాలని ప్రకటన చేసింది. దీంతో యువకుల మొహంలో ఒక్కసారిగా కొన్ని వేల మగా పవర్ వాట్ల వెలుగులు విర జిమ్మాయి. ఏమి చేయలేము అని ఎదురుచూస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం తమకు అండగా ఉండేందుకు మంచి పథకం తీసుకొచ్చిందని అందరూ సంబుర పడ్డారు. సుమారు 20 లక్షల దరఖాస్తులు రాష్ట్రం నుండి యువత చేసుకుందని సమాచారం. ఏప్రిల్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేసి మే నెల నుండి ఆఖరి వరకు దరఖాస్తుల పరిశీలన యూనిట్లపై ఇంటర్వ్యూలు నిర్వహించింది. జూన్ 2 న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున అర్హులైన వారందరికీ మంజూరు పత్రాలు ఇస్తామని ప్రకటించింది. జూన్ 2 రానే వచ్చింది. అందరూ ఉదయం తమ పేర్లు లిస్టులో వస్తాయని అనుకున్న సమయానికి బ్యాడ్ న్యూస్ వచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని తాత్కాలికంగా నిలిపివేసింది. నిజమైన అర్హులైన వారెవరు గుర్తించి విడతల వారీగా పథకాన్ని కొనసాగించేందుకు సమాయత్తమవుతుందని ప్రక్రియ పూర్తయిన తర్వాత లోన్లు మంజూరు చేస్తారని ప్రకటన వచ్చింది. దీంతో యువత గుండెలు ఒక్కసారిగా బరువెక్కాయ్. అనుకున్న ఆశలన్నీ అడి ఆశలయ్యాయి. మళ్లీ కథ మొదటికి వచ్చిందని నిట్టూరుస్తూ కూలబడ్డారు.




**- స్థానిక సంస్థల ఎన్నికలపై గట్టి దెబ్బ పడే అవకాశం**

ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన మాట నెరవేర్చకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాస్ పథకం తాత్కాలికంగా నిలిపివేయడంతో పాటు ఎప్పుడు రుణ పత్రాలు మంజూరు చేస్తారనేది స్పష్టత లేకపోవడంతో యువత ఆగ్రహంగా ఉన్నారు. నోటి దాకా వచ్చి నా కూడు నేరపాలైనట్లు అన్న విధంగా యువత మనసులు ఆశలు , ఆసక్తి రెచ్చగొట్టి తీరా సమయానికి పథకం కొనసాగించకపోవడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. స్థానిక సంస్థలు వస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్కు గట్టి దెబ్బ పడే అవకాశం ఉంది. త్వరగా లోన్లు మంజూరు చేసి యువతను గట్టి ఎక్కించకపోతే తీవ్ర దుష్పరిణామాలను కాంగ్రెస్ ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని యువత బహిరంగంగా చర్చించుకుంటున్నారు.

**- గత ఐదేళ్లుగా వేచి చూస్తున్నా వారి పరిస్థితి ఏంట**

గత ఐదేళ్ల క్రితం ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న యువత పరిస్థితి దారుణంగా ఉంది. ఐదేళ్లకోసారి కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయాల్సిన ప్రభుత్వం వీటిని మంజూరు చేయకపోవడంతో నిరుద్యోగ యువత ఎదురుచూపులు చూస్తున్నారు. ఐదేళ్ల క్రితం కార్పోరేషన్ రుణాలకు దరఖాస్తులు చేసుకున్న యువతకు నిధులు లేక రుణాలు మంజూరు కాలేదు. తాము పెట్టుకున్న లోన్లు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్, కార్పొరేషన్ ఈడీలకు పలుమార్లు కలిసి విన్నవించారు. ఆయా బ్యాంకులకు వెళ్లి నిధులు ఎప్పుడు మంజూరు అయ్యాయా లేదా అని తెలుసుకోవడం గత ఐదేళ్లుగా వీరికి పరిపాటిగా మారింది అంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. వీటి స్థానంలో ప్రభుత్వం రాజీవ్ యువ వికాస్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించడంతో వారు ఈసారైనా రుణాలు మంజూరు అయితే జీవనోపాధి పొందేందుకు మార్గం సుగమం అవుతుందని అనుకున్నారు. తాము గత ఐదేళ్ల నుండి చూస్తున్న ఎదురుచూపులకు తెరపడిందని మరోసారి రుణాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. కానీ ఇక్కడ పథకం ఆలస్యం అవుతుండడంతో మరోసారి నిస్పృహ , నిరాశకు గురయ్యారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిరుద్యోగ యువత పరిస్థితిని గమనించి ఇచ్చిన మాట ప్రకారం రాజీవ్ యువ వికాసం పథకం లోను మంజూరు అయ్యేలా చూడాల్సిన బాధ్యత ఉంది. లేనిపక్షంలో రానున్న ఎన్నికల సమయంలో యువత నుండి ఓట్లు పడే అవకాశం లేదని స్పష్టమవుతుంది.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ చేరికలు

**- కండువా కప్పి ఆహ్వానించిన పొదెం వీరయ్య**

**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :** భద్రాచలం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న చర్ల వెంకటాపురం, దుమ్ముగూడెం మ్యాజిక్ అడ్డాలకు చెందిన సుమారు 80 మంది మ్యాజిక్ డ్రైవర్లు కాంగ్రెస్ పార్టీలోని ఐఎన్టీయూసీ విభాగంలో పార్టీ మండల అధ్యక్షుడు పరిమి శ్రీనివాసరావు, నాయకుడు తమ్మల్ల వెంకటేశ్వరరావు (టీ వి ) ఆధ్వర్యంలో చేరారు. ఈ సందర్భంగా రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ మరియు పార్టీ జిల్లా అధ్యక్షుడు కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన డ్రైవర్లు మాట్లాడుతూ... విధానాలు, క్షేత్రస్థాయి అభివృద్ధి పట్ల చూపుతున్న దృష్టి మాకు ఎంతో నచ్చిందని,ప్రజల పక్షాన నిలబడి పనిచేస్తున్న పార్టీతో మనస్ఫూర్తిగా కలవడం పట్ల గర్వంగా ఉందని అన్నారు. పార్టీలో చేరిన వారిలో గజ్జల రవి, జగన్, రామకృష్ణ, అశోక్, అనిల్, సుధాకర్, నాగేంద్ర, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు. .



## జనులందరూ ఖిపర్ణశాలల పండుగఖిను తప్పక ఆచరించాలి

**- యావె సమాజ ప్రార్థన మందిర పాస్టర్ రత్నపాల్**

**ఖమ్మం, అక్టోబర్ 11 ప్రభాతవార్త :**




లోక పాప పరిహారార్థమై, ఎ ా ఎ ✓ ) ల న ✓ ) రక్షి ంచుటకొరకే యాషువ మెస్సీయ (యేసుక్రీస్తు) ఈ లోకములో జన్మించెను. ఆయన జన్మదినమే "పర్ణశాలల పండుగ" ఇది వెయ్యేండ్ల మహోత్సవము అని యావె సమాజ ప్రార్థన మందిర పాస్టర్ పాలడుగు రత్నపాల్ అన్నారు. యాషువ మెస్సీయ జన్మదినాన్ని పురస్కరించుకుని 8 రోజుల పర్ణశాలల మహోత్సవాలలో భాగంగా ఖమ్మం నగరంలోని రమణగుట్టలో యావె సమాజ ప్రార్థనా మందిరంలో "4వ రోజు పర్ణశాలల పండుగ" మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ రత్నపాల్‌లు మాట్లాడుతూ.. పాప పరిహారార్థమై మానవులు చేసిన పాపాలను తొలగించి, సత్యమును గూర్చి సాక్ష్య మిచ్చుటకే యాషువ మెస్సీయ ఈ లోకములో జన్మించెనని తెలిపారు. ఆయన జన్మదినాన్ని గుర్తు చేసుకొని ఆచరించడమే పర్ణశాలల పండుగ పరమార్థం అన్నారు. ఈ పర్ణశాలల పండుగ మహోత్సవంలో మోదుగు మోసే, బాసిపొంగు ప్రసాద్, అంబోజి ఐజక్, కొరకొప్పుల డేవిడ్, వంగూరి ఏలీయా, జిల్లా యోసేపు, జితేందర్, మోదుగు హానోకు, కొరకొప్పుల సునీత, జిల్లా ఉమారాణి, రూతు, స్వరూప, సుజాత, ప్రభావతి, యువకులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గా మల్లేశ్వర ఆలయ కమిటీలో తెలంగాణకు స్థానం



**ఖమ్మం అర్బన్ అక్టోబర్ 11 (ప్రభాతవార్త) :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలంగాణ రాష్ట్రంలోని తెలుగుదేశం పార్టీ నుండి విజయవాడ దుర్గ మల్లేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త మండలి లో స్థానం కల్పించారు. శనివారంవిజయవాడ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులుగా తెలంగాణ నుండి ఐటీడీపీ రాష్ట్ర అధ్యక్షులు తాళికోట హరికృష్ణ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ కూరపాటి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు గుత్తా సీతయ్య,పార్లమెంట్ అడ హక్కు కమిటీ సభ్యులు వడ్డె. విజయ్ తదితరులు పాల్గొని శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా కూరపాటి మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు తెలంగాణ నుంచి ఆంధ్రాలో ఉన్న ప్రముఖ దేవాలయాలకు బోర్డు సభ్యులుగా నియమించిన అందుకు చంద్రబాబు నాయుడుకి,నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే కాలంలో తెలంగాణలో కూడా కూటమి ప్రభుత్వం బలపడుతుందని అన్నారు. అతి త్వరలో తెలంగాణ రాష్ట్ర ముఖ్య నాయకులు చంద్రబాబు నాయుడు తో సమావేశం ఉంటుందని ఆ

# మణుగూరు స్టేషన్ ఘటనపై ఎస్పీకి వినతి

**- సీఐపై చర్యలు తీసుకోవాలి**

**- పినపాక మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రికొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు రేగా కాంతారావు**



మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 11 ః

ఈ నెల 8న మణుగూరు పోలీస్‌స్టేషన్‌లో సీఐ సమక్షంలో ఇసుక కాంట్రాక్టర్ గంట్ల రమేష్ కమలాపురం రైతుపై భౌతికదాడికి పాల్పడిన ఘటపై సీఐపై చర్యలు తీసుకోవాలంటూ పినపాక మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రికొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు రేగా కాంతారావు జిల్లా ఎస్పీ రోహిత్‌రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ.. తమ పార్టీ కార్యకర్త మునిగెల నాగేశ్వరరావు ఇసుకలారీల వేగం గురించి కాంట్రాక్టర్ గంట్ల రమేష్‌ను ప్రశ్నించిన నేపథ్యంలో అతన్ని పోలీస్‌స్టేషన్‌కు పిలవడమేకాక విచారిస్తున్న క్రమంలో కాంట్రాక్టర్ భౌతికదాడికి పాల్పడి పిడిగుద్దులతో గాయపరచడమనేది అత్యంత దారుణమైన సంఘటన అన్నారు. సాక్షాత్తూ పోలీస్‌అధికారులు ఎదురుగా ఉండగానే వారి సమక్షంలో జరిగిన ఈదాడిని తీవ్రంగా పరిగణించి సంబంధిత అధికారిపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరినట్లు, ఈ వినతిపత్రాలను రాష్ట్ర డీజీపీ, ఐజీ, డీఐజీలకు కూడా అందజేస్తున్నట్లు కాంతారావు తెలిపారు.




# సింగరేణి ఆస్పత్రిలో వైద్యుల నియామకంపట్ల హర్షం

**- మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి**



మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 11 ః

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఆస్పత్రిలో గైనకాలజిస్టు, పీడియాజిస్టులను నియమించి వైద్య సేవలు అందుబాటులోకి తేవడంపట్ల ఏరియా టీబీజీకేఎస్ వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు శనివారం హర్షం వ్యక్తం చేశారు. సింగరేణి కార్మికులు, వారి కుటుంబసభ్యుల సమస్యలను అర్థం చేసుకొని ఏరియా అధికారులు ఇద్దరు వైద్యులను నియమించి వైద్యసేవలు అందుబాటులోకి తేవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బంగారి పవన్‌కుమార్, మునిగెల నాగేశ్వరరావు, ఇజ్రాయిల్, మస్తాన్, రాము, వినయ్‌కుమార్, ముఖేష్‌కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఐటీఐలో 5వ విడత అడ్మిషన్లు

**- మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్**

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 11 ః** మణుగూరు ప్రభుత్వ ఐటీఐ, ఏటీసీలో 2025 సంవత్సరంలో మిగిలిన సీట్ల కోసం 5వ విడత వాకిన్‌ప్రవేశాలు జరుగుతున్నట్లు ఐటీఐ ప్రిన్సిపాల్ జి.రవి తెలిపారు. ఆయన శనివారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 10 నుంచి ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్ చేసినవారు ఈ నెల 13 నుంచి 17 వరకు నేరుగా ఐటీఐకి మధ్యాహ్నం 1గంటకు వచ్చి ప్రవేశం పొందాలన్నారు. ఈ అవకాశాన్ని పినపాక నియోజకవర్గంలోని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని బంగారుభవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆయన తెలిపారు.

# భరోసా వెల్ఫేర్ సొసైటీ వీల్‌ఛైర్ అందజేత



మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 11 ః

మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్యనగర్ గ్రామానికి చెందిన కె.వెంకటరాజు పక్షవాతంతో మంచంపట్టడంతో ఆయన అవసరాల నిమిత్తం భరోసా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం వీల్‌ఛైర్ అందజేశారు. ఈ వీల్‌ఛైర్‌ను అలవాల సబిత, సూర్యుడు, స్వేత సహకారంతో బాధితునికి పంపిణీ చేసినట్లు సొసైటీ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.లింగబాబు, ఎండీ అమీనుద్దీన్, శోభన్, లీలా, సబిత, లియాకర్, సురేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఇసుకరీచ్‌లో పోలీసుల దర్యాప్తు



మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 11 ః

మణుగూరు మండలం రామానుజవరం ఇసుకరీచ్ వద్ద పోలీసులు శనివారం దర్యాప్తు నిర్వహించారు. ఇటీవల రామానుజవరం ఇసుకరీచ్ వద్ద నుంచి నకిలీ డీడీలపై ఇసుక లారీలు వెళుతుండగా అశ్వాపురం పోలీసులు పట్టుకున్నారు. ఈ నకిలీ డీడీల వ్యవహారంపై అశ్వాపురం సీఐ అశోక్‌రెడ్డి, ఇంటిలిజెన్సీ పోలీసులు ఇసుక క్వారీ వద్ద దర్యాప్తులో భాగంగా పలువురినీ ఎంక్వయిరీ చేసినట్లు తెలిపారు.

# క్రికెట్ ఫైనల్ విజేతగా రంగాపూరం టీం

**- రన్నర్స్‌గా నిలిచిన కాటాపురం టీం**



పినపాక, ప్రభాతవార్త, అక్టోబర్ 11:

మండల పరిధిలోని గోపాలరావుపేట గ్రామంలో నిర్వహించిన ఆరు మండలాల స్థాయి దసరా క్రికెట్ మెగా టోర్నమెంట్ శనివారం తో ఘనంగా ముగిశాయి.21 రోజులుగా ఉత్కంఠ బరితంగా కొనసాగి శనివారం విజయవంతంగా ముగిశాయి.టోర్నీలో 50 జట్లు పాల్గొన్నాయి.తుది పోరులో తాడ్వాయి మండలం నుండి కాటాపురం టీం,రంగాపురం జట్లు ఫైనల్లో నిలిచాయి. శనివారం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో విజేతగా రంగాపురం టీం నిలిచింది. విజేతకు 30,000రూపాయల నగదుతోపాటు సీల్డ్ ను లూబీ ఇండస్ట్రీస్ ఇ బయ్యారం క్రాస్ రోడ్ ఉపేందర్ ఎలక్ట్రికల్ తరుపున విజేతకు బహుమతి అందించారు.రెండో స్థానంలో కాటాపురం నిలిచినది వారికి ద్వితీయ బహుమతి 20000 నగదుతోపాటు సీల్డ్ డీజె సత్తి జ్ఞాపకార్ధంగా మిత్రులు రామానుజవారం అందించారు.మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డను టోర్నీలో ఉత్తమ ఆట ప్రదర్శించిన పద్మపురం జట్టు ప్లేయర్ ఆల్ రౌండర్ అతిక్ కి చందా కాంతారావు,మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డు 3000 రూపాయలు నగదును అందించారు.ప్రతి మ్యాచ్ కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు బుస్సి శ్రీనివాస్ అందించారు.టోర్నీ కి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పీవీచారి మాట్లాడుతూ గెలుపు ఓటములు అనేది సహజమని, మనిషి జీవితం క్రికెట్ లాంటిది అని గెలుపు ఓటములనేది జీవితంలో కూడా ఎదురవుతాయి అన్నారు. ఓడినవారు పొరపాట్లు ఎక్కడ చేశారనేది సరి చేసుకోవాలన్నారు. సొంత గ్రామమైన గోపాలరావుపేటలో ఇంత ఘనంగా టోర్నమెంట్ నిర్వహించడం చాలా గొప్ప విషయం అని అయన అన్నారు.విజేతలుగా నిలిచిన జట్లకు శుభాకాంక్షలు తెలిపారు.నిర్వహణ కమిటీని అభినందించారు. కార్యక్రమంలో 500 మంది క్రీడాకారులు పాల్గొన్నారు అని తెలిపారు.టోర్నీ కి సహకరించిన అధికారులకు, ప్రజాప్రతినిధులకు,గ్రామపెద్దలందరికి ధన్యవాదములు తెలియజేశారు. కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు బూర శంకర్, బిల్లా నాగేంద్రబాబు,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కీసర సుధాకర్ రెడ్డి,ఉపాధ్యక్షులు కట్టా శ్రీనివాస్(వార్త )ఎండి ఫారూఖ్,శ్రీరామ్ బృహస్పతి,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిట్టా వెంకటేశ్వర్లు,సాక్షి మహేష్,గిద్ద రంజిత్ , రాజశేఖర్,గ్రామస్తులు సూరా నరసింహారావు,కూనరపు సత్యనారాయణ,బొలిశెట్టి ప్రభాకర్,డొంకెన సాంబశివరావు,ఊడుగుల

# ముగ్గురు పిల్లల నిబంధన తీసివేయాలి

**- బిఆర్ఎస్ మండల యువజన అధ్యక్షుడు గద్దల రామకృష్ణ**

అశ్వాపురం, ప్రభాతవార్త, అక్టోబర్ 11:



స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులకు ముగ్గరి పిల్లల నిబంధన తీసివేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల యువజన అధ్యక్షుడు గద్దల రామకృష్ణ అన్నారు.అశ్వాపురం మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ విషయం లిఖిత పూర్వకంగా విజ్ఞప్తి చేశానని తన విజ్ఞప్తిలో తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులపై అమలులో ఉన్న ముగ్గురు పిల్లల నిబంధన (త్రీ చైల్డ్ పాలసీ) ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ నిబంధన వలన ప్రజాసేవ చేయాలనుకునే ఎంతోమంది సామాన్య ప్రజలు, వెనుకబడిన వర్గాల అభ్యర్థులు, మహిళలు పోటీ చేసే అవకాశాన్ని కోల్పోతున్నారని రాష్ట్ర ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి పౌరుడికి సమాన హక్కు ఉండాలని,పిల్లల సంఖ్య ఆధారంగా ఎవరి అర్హతను నిర్ణయించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని కుటుంబ నియంత్రణపై ఇప్పుడు ప్రజల్లో విస్తృత అవగాహన ఉందని అన్నారు.పక్క రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ లో ఈ నిబంధనను తీసివేసినట్టు మన రాష్ట్రంలో కూడా ఈ నిబంధనను ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# బిఆర్ఎస్, బీజేపీల కుట్ర వలనే బీసీలకు అన్యాయం

**- కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమ**

అశ్వాపురం, ప్రభాతవార్త, అక్టోబరు 11:



బిఆర్ఎస్, బిజెపి,పార్టీల కుట్ర వలనే బీసీలకు అన్యాయం జరిగిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి భిక్షమయ్య అన్నారు.మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఓరుగంటి బిక్షమయ్య మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలనే ఉద్దేశంతో శాస్త్రీయంగా కులగణన సర్వే నిర్వహించడంతో పాటుగా, బీసీ బిల్లును అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగిందన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన చట్టాలే బీసీ రిజర్వేషన్లకు ఊరి తాడుగా మారిందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో బీఆర్ఎస్, బీజేపీ లకు బీసీల పట్ల చిత్త శుద్ధి లేదన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బీసీ బిల్లుకు అడ్డు చెప్పడంతో నే రాష్ట్ర గవర్నర్ ఆరు నెలలుగా బీసీ బిల్లును పెండింగ్ లో పెట్టాడని ఆరోపించారు. బీసీల నోటి కాడి ముద్ద లాక్కన్న బీజేపీ,బీఆర్ఎస్ లకు ప్రజా క్షేత్రంలో తగిన శాస్తి తప్పదని జోస్యం తెలిపారు.

# నూతన వస్త్రాలు బహుకరణ

అశ్వాపురం, ప్రభాతవార్త, అక్టోబరు 11:



అశ్వాపురం గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లను ప్రముఖ వ్యాపార వేత్త, ఎస్ కే టి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు తన స్వగృహానికి ఆహ్వానించి వారికి తన కుమారుడు కల్కి వివాహం సందర్భంగా నూతన

## మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం

**- ఐద్వా జిల్లా కార్యదర్శి జ్యోతి**



ఇల్లందు రూరల్, అక్టోబర్ 11 ప్రభాతవార్త :

మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం చెందుతుందని ఐద్వా జిల్లా కార్యదర్శి జ్యోతి అన్నారు. శనివారం ఐద్వా మండల కమిటీ సమావేశం వారి కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే సంవత్సరం జనవరిలో హైదరాబాదులో ఐద్వాఅఖిల భారత మహాసభలు జరుగుతున్నాయని మహాసభలను జయప్రదం చేసేందుకు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని అన్నారు. మనువాద మైకంలో పడి దేశంలోని మహిళలు, విద్యార్థినిలు, చిన్నపిల్లలపై అఘాయిత్యాలు, అత్యాచారాలు, దాడులు జరుగుతున్న కేంద్రం పరిష్కరించడంలో విఫలం అవుతుందన్నారు. దేశవ్యాప్తంగా మహిళల కోసం మహిళల చట్టాలు పగడ్బందీగా అమలు చేయాలన్నారు. ఐద్వా ఆధ్వర్యంలో పోరాటాలు, ఆందోళనలు నిర్వహిస్తున్నామన్నారు. పోరాటాలను ముందుకు తీసుకెళ్లడంలో ఐద్వా అఖిల భారత మహాసభలకు హైదరాబాద్ వేదిక కానుంది అన్నారు. ఈ సభలకు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి ఆలేటి సంధ్య, నాయకురాలు లక్ష్మి ౘ్మ, వెంకటమ్మ, పి లక్ష్మి ౘ్మ, మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధులుగా నిస్వార్థంగా పనిచేసిన వాగబోయిన రామక్క, ముక్తి సత్యం : ఆవునూరి మధు



గుండాల, అక్టోబర్ 11 ప్రభాతవార్త :

ప్రజలకోసం ప్రజాభివృద్ధి కోసం వాగబోయిన రామక్క,ముక్తి సత్యం లను గెలిపించాక వీరు ఉద్యమమే ఊపిరిగా ప్రజలే ప్రాణంగా ప్రజా అభివృద్ధే ధ్యేయంగా సాధించిన ఫలితాలను బుక్లెట్ రూపంలో సిపిఐ (ఎం ఎల్)న్యూడెమోక్రసీ శనివారం గుండాల మండల కేంద్రంలో ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ పుస్తక ఆవిష్కరణ సందర్భంగా సిపిఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ మండల నాయకులు యాసారపు వెంకన్న అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈసదస్సులో సిపిఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆవునూరి మధు,ఎంపీపీ ముక్తి సత్యం,జడ్పిటిసి వాగబోయిన రామక్క, న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు,జిల్లా నాయకులు కోరం సీతారాములు,మండల కార్యదర్శి అరెం నరేష్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి హాజరై వారు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల పరిపాలనలో ప్రజలు ఇచ్చిన అధికారం, అందించిన సహకారంతో చేసిన అభివృద్ధి వివరాలను ఈ పుస్తక రూపంలో ముందుకు తెచ్చామని అన్నారు. మండలంలో పోడు పట్టాలు,రహదారులు, విద్యుత్తు,సాగునీరు, విద్య,వైద్యం తదితర అభివృద్ధికై జరిగిన పనుల వివరాలను వివరించారు. జిల్లాలో ఏ మండలానికి రాని నిధులను 100 కోట్లకు పైగా జరిగిన పనుల వివరాలను ఈ పుస్తకంలో పేర్కొనడం జరిగిందని అభివృద్ధిని కొనియాడారు. జెడ్పిటిసి రామక్క,ఎంపీపీ ముక్తి సత్యం ల పోరాటపటిమను,దోపిడీ ఆధిపత్యాన్ని దిక్కరిస్తూ ప్రజాభివృద్ధి కోసం వారు చేసిన కృషిని కొనియాడారు. ఎం ఎల్ సి ఎన్నికల సందర్భంగా లక్షలాది రూపాయలతో వీరిని పాలకులు కొనుగోలు చేయడానికి చేసిన ప్రయత్నాలను తిప్పికొట్టిన తీరు తెన్నులను వివరించారు. నిబద్ధతతో, అంకితభావంతో పైసా ఆశించకుండా నిస్వార్థంగా పనిచేశారని భవిష్యత్తు తరాల కోసం దిక్సూచిలై నిలిచారని వీరి నిస్వార్థపు జీవితాన్ని ఎలుగెత్తారు. గుండాల మండల అభివృద్ధికి ప్రత్యక్షంగా,పరోక్షంగా సహకరించిన మండల ప్రజానీకానికి,వివిధ రాజకీయ పార్టీలకు,ప్రజా ప్రతినిధులకు,ప్రభుత్వ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అట్లాగే భూమిలేని పేదలందరికీ న్యూ డెమోక్రసీ నరికించిన భూములను పాలకులు బలవంతంగా గుంజుకునేందుకు ప్రయత్నిస్తే న్యూడెమోక్రసీ తెగించి కొట్లాడిందని అన్నారు. ఈ క్రమంలో ప్రజల కోసం,ప్రజాభివృద్ధి కోసం న్యూడెమోక్రసీ కార్యకర్తలు,నాయకత్వం నిండైన ప్రాణాలు బలిదానం చేసిందని అన్నారు. ఆకురాలే కాలంలో ఆకురాయిని నూరింది,ప్రాణం పోతున్న సమయంలో కూడా ప్రజా సంక్షేమమే అంటూ నినదించిందని,అదే వీరత్వం దాని పేరు పోరాటతత్వం కామ్రేడ్ లింగన్న,బాటన్న,కోటన్న ఈ పోరాటానికి నాయకత్వం వహించారని అన్నా రు. కామ్రేడ్ లింగన్న ఉంటే రణం పోతే మరణం అదే వీరుడి గుణమంటూ పీడితజనవిముక్తి కోసం తననిండైన జీవితాన్ని బలిదానం చేశారని అన్నారు. కామ్రేడ్ లింగన్న అందించిన పోరాట బాటలో తను అందించిన చైతన్యస్ఫూర్తితో చేసిన అభివృద్ధిని వక్తలు వివరించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజాభివృద్ధి కోసం పనిచేసే న్యూడెమోక్రసీ అభ్యర్థులకు పట్టం కట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బచ్చలి సారయ్య,ఈసం కృష్ణ,మల్లేశం, మంగన్న,గడ్డం లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయుసీలో చేరిన పూల వ్యాపారస్తులు..



ఇల్లందు టౌన్, అక్టోబర్ 11, ప్రభాతవార్త:

పట్టణంలోని పూల వ్యాపారస్తులు సిపిఐ పార్టీ అనుబంధ ఏఐటియుసి సంఘంలో చేరారు. స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. పూల వ్యాపారస్తుల సంఘ గౌరవ అధ్యక్షుడిగా ఏఐటియుసి రాష్ట్ర నాయకులు కే.సారయ్య, అధ్యక్షుడిగా ఖాజా పాషా, కార్యదర్శిగా నాగుల్ మీరా తో పాటు మరో 25 మందిని సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ సిపిఐ లో తామంత చేరుతున్నామని, దాని అనుబంధ సంఘమైన ఏఐటిసితో కలిసి పనిచేస్తామన్నారు. పూల వ్యాపారస్తుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. సమావేశంలో సిపిఐ నాయకులు దేవరకొండ శంకర్, బంధం నాగయ్య, భాస శ్రీనివాస్, నజీర్, రాజారావు, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## రీజినల్ స్థాయి క్రీడ పోటీలను ప్రారంభించిన డబ్ల్యూపిఎస్ జిఎం అజయ్



ఇల్లందు అర్బన్, అక్టోబర్ 11, ప్రభాతవార్త:

వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఇల్లందు ఏరియా ఆధ్వర్యంలో శనివారం రీజినల్ స్థాయి (మణుగూరు, ఇల్లందు ఏరియాల) కల్చరల్ మీట్ పోటీలను సెక్రటరీ వరిపల్లి అజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణి యాజమాన్యం కార్మికుల ఆరోగ్యము మరియు మానసిక ఉల్లాసం కొరకు ప్రతి సంవత్సరం ఈ క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని అందులోని భాగంగా కల్చరల్ మీట్ ప్రోగ్రాం క్రీడలు రీజినల్ స్థాయి పోటీలు ఇల్లందులో ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందని ఇందులో పాల్గొన్నఉద్యోగులు వారి యొక్క కళలు, సంగీతం, నృత్యం, కవితా పఠనం, నాటికలు వంటి ప్రదర్శిచారు ఇక్కడ గెలుపొందిన క్రీడాకారులు కంపెనీ స్థాయి కోల్ ఇండియా స్థాయిలో తమ ప్రతిభను చాటి సింగరేణికి గోల్డ్ మెడల్ సాధించాలని మనసారా కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ జాన్ వెస్లీ, క్రీడల సమన్వయకర్త కల్వల వెంకటేశ్వర్లు, జనరల్ కెప్టెన్ దాట్ల శ్రీకాంత్, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా రెన్యు మెగా యూత్ కాన్ఫరెన్స్...

ఇల్లందు అర్బన్, అక్టోబర్ 11, ప్రభాతవార్త :

స్థానిక 24 ఏరియా కమ్యూనిటీ హాల్ లో దుంపల అన్వికేత్ షీల్, యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రీన్యూ మెగా యూత్ కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని స్పీకర్ కిరణ్ పాల్ మాట్లాడుతూ ప్రపంచంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ,ద్వేష విద్వేషాలకు పోకుండా ప్రతి ఒక్కరు స్నేహ భావంతో మెలగాలని ఎటువంటి గొడవలకు , విమర్శలకు పోకుండా అందరం కలిసికట్టుగా ఉండాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో యువత,మహిళలు దేవుని పాటలను స్మరించుకొని, లోక ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థనలు చేశారు




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## టేకులపల్లిలో పీఎం ధన్ ధాన్య కృషి పథకం ప్రారంభం

టేకులపల్లి, అక్టోబర్ 11, ప్రభాతవార్త:



పి ఎ సి ఎస్ బేతంపూడి సంఘం ఆధ్వర్యంలో పీఎం ధన్ధాన్యా కృషి పథకంలో భాగంగా దేశ వ్యాప్తంగా వ్యవసాయ రంగ, పశు సంవర్థక, మత్స్య, ఆహార ప్రాసెసింగ్ ప్రాజెక్ట్ క్రింద వెనుకబడిన వంద జిల్లాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడి చే ప్రారంబోత్సవము చేయుట జరిగినది. అన్ని పిఎసిఎస్ సంఘాలలో ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షి ంచరు. ఈ కార్యక్రమానికి సంఘ అధ్యక్షులు లక్కినేని సురేందర్ రావు, సంఘ డైరెక్టర్లు అయిన ఉల్లోజి ఉదయ్, భుక్య బాలాజీ, దోర్నాల విజయ్ మోహన్ రావు, సంఘ రైతులు, సంఘ సిబ్బంది, ఇఫ్కో కంపెనీ వారి తరుపున కందుల ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

## జెకె 5ఓసి సహపంక్తి భోజనాలు

ఇల్లందు అర్బన్, అక్టోబర్ 11, ప్రభాతవార్త:



ఇల్లందు ఏరియా జెకె5ఓసి లోని దుర్గా భవాని మాత ఆలయ కమిటి ఆధ్వర్యంలో దుర్గాదేవినవరాత్రులలో భాగంగా మహా చండీ యాగ మహోత్సవాన్ని, సహపంక్తి భోజనాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిదిగా ఇల్లందు ఏరియా జి.యం. శవి.కృష్ణయ్య ప్రారంభించారు అలాగే మరియొక్క విశిష్ట అతిథి ఇల్లందు నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు కోరం కనకయ్య ఈ విచ్చేసారు. శ్రీ దుర్గా భవాని మాత ఆలయంలో మహా చండీ యాగ కార్యక్రమాలలో భాగంగా ఈ రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమానికి జి.యం. వి.కృష్ణయ్య, మేనేజర్ పూర్ణ చందర్, ఇతర అధికారులు ఉద్యోగులు వారి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. తదుపరి మహా అన్న ప్రసాద వితరణ (సహపంక్తి భోజనాలు) కార్యాక్రమంలో ఏరియా అధికారులు మరియు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏజియం ఐ ఈ డి గిరిధర్ రావు, డీజియం పర్సనల్ అజీర తుకారాం, రామూర్తి, శివ వీర కుమార్, సతీష్ కుమార్, , ప్రాజెక్ట్ ఇంజనీర్ చిన్నయ్య, సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి, సి.యం.ఓ.ఎ అద్యశులు ఎ.జి. శివ ప్రసాద్ గుర్తింపు సంఘం డిప్యూటి జనరల్ సెక్రటరీ సారయ్య, ప్రతినిధ్య సంఘం ఉపా అధ్యక్షులు జే.వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు ఉద్యోగులు, ఆలయకమిటి సభ్యులు పాల్గొన్నారు.



## పామాయిల్ ఫ్యాక్టరీలో అభినందన సభ

### హాజరు కానున్న మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే జారె

*దమ్మపేట రూరల్ అక్టోబర్ 11 ప్రభాతవార్త :*
అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో 2024 25 సంవత్సర కాలంలో క్రషింగ్ లో మూడు లక్షల టన్నుల రికార్డు ఘనత సాధించిన సందర్భంగా అభినందన సభ ఏర్పాటు చేసామని పామాయిల్ రైతు సంఘ



రాష్ట్ర అధ్యక్షుడు ఆలపాటి రామచంద్ర ప్రసాద్ శనివారం విలేకరులకు తెలిపారు.ఆదివారం నిర్వహించనున్న కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులను, రైతులను వారు సన్మానించి అభినందనలు తెలియజేస్తారని అన్నారు. అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో రికార్డు స్థాయిలో అక్టోబర్ 11వ తేదీ నాటికి 3,00,763.280 మెట్రిక్ టన్నుల క్రషింగ్ ప్రాసెసింగ్ పూర్తయిందని తెలిపారు.ఫ్యాక్టరీలో మెరుగైన సాంకేతికతను ఉపయోగించుకుని ఆయిల్ ఫెడ్ అధికారులు సమర్థవంతంగా విధులు నిర్వహించారని కొనియాడారు. ఈ విజయం రైతులు, ఆయిల్ ఫెడ్ అధికారులు, సిబ్బంది సమిష్టి కృషని తెలియజేశారు. కార్యక్రమంలో దొడ్డ ప్రసాద్, కెవి సత్యనారాయణ, మేనేజర్ కళ్యాణ్, మన్యం అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పామాయిల్ ఫ్యాక్టరీకి రానున్న మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే జారెలు

### రైతులు హాజరై విజయవంతం చేయాలని కోరిన సత్యప్రసాద్

*దమ్మపేట, అక్టోబర్ 11 ప్రభాతవార్త:*
మండలంలోని అప్పారావుపేట పామాయిల్ కర్మాగారాన్ని తెలంగాణ



రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణలు సందర్శించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ దమ్మపేట మండల అద్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 10గంటలకు మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే జారెలు సందర్శించనున్నారని వారితో పాటు తెలంగాణ రాష్ట్ర ఆయిల్ఫెడ్ ౖచెర్మన్ జంగా రాఘవరెడ్డి కూడా పాల్గొననున్నట్లు తెలిపారు. కావున రైతులు, కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## దినసరి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 11 ప్రభాతవార్త:*
ఆశ్రమ హాస్టల్స్, ఆశ్రమ పాఠశాలలో పనిచేసే దినసరి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు నాయకులు మురహరి రఘు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దినసరి కార్మికులు తమ సమస్యలు పరిష్కారం కొరకు స్థానిక నాలుగు కూడలి సెంటర్ వద్ద చేస్తున్న సమ్మె 30వ రోజుకు చేరుకుంది. శనివారం శిబిరంను సందర్శించిన మురహరి రఘు సంఘీభావం తెలిపి మాట్లాడుతూ దిన సరి కార్మికులు ఇప్పుడు తీసుకుంటున్న వేతనాలను తగ్గించి అవుట్ సోర్సింగ్ కార్మికులుగా తీసుకుంటామని ప్రభుత్వం చెబుతుందని అలా జరిగితే 20, 30 సంవత్సరాల నుండి పనిచేస్తున్న దినసరి కార్మికులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని అన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించక పోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో దినసరి కార్మికుల నాయకులు శ్రీను, అరుణ, కరుణాకర్, లక్ష్మి ్మ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## మానవహక్కుల వేదిక సదస్సు పోస్టర్ ఆవిష్కరణ..

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*
ఈనెల 12వ తేదిన హైద్రాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో ఉభయ రాష్ట్రాల స్థాయి బాలగోపాల్ 16వస్మారక సదస్సుకు చెందిన గోడ పత్రికను శనివారం కరీంనగర్ జిల్లా



జమ్మికుంట పట్టణంలో ఉమ్మడి జిల్లా మానవ హక్కుల వేదిక సహాయ కార్యదర్శి ఎస్ అచ్యుత్ కుమార్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మానవ హక్కుల వేదిక అచ్యుత్ కుమార్ మాట్లాడుతూ మానవ హక్కుల రంగంలో బాలగోపాల్ మూడు దశాబ్దాల పాటు ఆయన చేసిన విశేష కృషి నేడు తెలుగు రాష్ట్రాలలో ప్రజలు ఇంక మర్చిపోలేదని ఆయన అన్నారు. బాలగోపాల్ తన ఆలోచన విధానం కార్యచరణ ద్వారా మానవహక్కులు అందరు తమ ఆర్థిక, సామాజిక, లింగ స్థితిగతులతో సంబంధం లేకుండా అనుభవించే సమాజం కోసం ఆయన బతికినంత కాలం ఆరాటపడ్డారని అచ్యుత్కుమార్ అన్నారు. ఈ సదస్సులో రాష్ట్ర మానవ హక్కుల సంఘం నేతలు, విద్యావేత్తలు, సామాజిక వాదులు తీసుకునే నిర్ణయాలను ఆయన వెల్లడించారు. బస్తర్ ఎవరిది..? ఆదివాసీల కోసం భవిష్యత్తు కోసం పోరాటం.. ఎన్నికలు ప్రజాస్వామ్య వ్యవస్థకు సవాళ్లు.. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కొత్త తరహా భూ దొంగతనాలు అనేక అంశాలపై వక్తలు మాట్లాడుతారని అచ్యుత్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ చైతన్య, కె సదానందం, ప్రశాంత్, ఎసుబాబు, సమ్మయ్యలు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో.. లైవ్ ఫిష్ మర్చంట్ను ప్రారంభించిన జిల్లా కెడిసిసి బ్యాంకు వైస్ చైర్మన్.. పింగిలి రమేష్

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*
కరీంనగర్ జిల్లా వ్యాపారకేంద్రమైన జమ్మికుంట పట్టణంలో శనివారం పట్టణ ప్రజలకు 24గంటలు సౌకర్యార్థం లైవ్ ఫిష్ (24గంటలు ప్రాణంతో నీటిలో ఉన్న చేవలను) విక్రయించే కేంద్రాన్ని డిసిఎంఎస్ దుకాణం సముదాయాల వద్ద కరీంనగర్ జిల్లా కెడిసిసి బ్యాంకు వైస్ చైర్మన్ పింగిలి రమేష్ చేతుల మీదుగా ప్రారంబించారు. మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన గరిగంటి సురేష్ అనే యువకుడు పట్టణ ప్రజలకు నాణ్యమైన ప్రాణంతో ఉన్న చేపలను 24గంటలు తక్కువ ధరలకు అందించాలనే ఉద్దేశంతో ఎస్ఎస్ ఫిష్ మర్చంట్ను ఏర్పాటు చేసినట్లు పింగిలి రమేష్ తెలిపారు. పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు వైద్యులు సూచిస్తున్నట్లుగా మాంసహారాలకన్న ముఖ్యంగా ఉమేగా త్రి ఫ్యాట్



పోషకాలను ఉన్న ప్రకృతి సిద్దంగా లభించే చేపల మార్కెట్ లైవ్ ఫిష్ను అందించాలన్న సంకల్పంతో సురేష్ ముందుకు వచ్చాడని రమేష్ వెల్లడించారు. ఈ షాపు ప్రజలు కోరుకున్న పలు రకాల ఆరోగ్యకరమైన చేపలను ప్రజలకు అందిస్తే.. తక్కువ సమయంలోనే షాపు అభివృద్ధి చెందుతుందని పింగిల రమేష్ అశాభావం వ్యక్తం చేసారు. అదేవిధంగా వివాహాది శుభాకార్యాములకు, ఇతర కార్యక్రమాలకు ముందస్తు ఆర్డర్ ఇస్తే చేపలను ఎన్ని క్వింటాళ్ల వరకైన డ్రెస్సింగ్ (శుభ్రం) చేసి అందిస్తామని సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మత్సకారులు, చేపలు అమ్మే మహిళలు పలువురు పాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన టాటా మ్యాజిక్

*వెంకటాపురం,ప్రభాత వా*
వెంకటాపురం-చర్ల ప్రధాన రహదారిపై మండల పరిధిలోని వీరభద్రవరం ఆయిల్ బంకు సమీపంలో శనివారం టాటా మ్యాజిక్ వాహనం అదుపు తప్పి రహదారి పక్కనున్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ప్రమాదం సమయంలో విద్యుత్ సరఫరా కొనసాగుతున్న ప్పటికీ అదృష్టవశాత్తు షార్ట్ సర్క్యూట్ జరగలేదు.




## మండలంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా

### ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిఆర్ఎస్ క్లీన్ స్వీప్ చేయడం ఖాయం

*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 11 ప్రభాతవార్త:*
అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు శనివారం మండలంలో పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండలంలోని బచ్చువారిగూడెంలో మడకం మల్లేశ్వరరావు గంగమ్మ దంపతుల కుమారుడు దుర్గా ప్రసాద్ వివాహ



వేడుకలో మెచ్చా పాల్గొని నవ దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం నారాయణపురంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కాసేపు మాట్లాడుతూ సమయం గడిపారు.



వారితో మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు పెట్టినా బిఆర్ఎస్ క్లిన్ స్వీప్ చేయడం ఖాయమని, కొత్తగా కాంగ్రెస్ చేసింది ఏమి లేదని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నపుడు మంజూరు చేయించిన పనులు కూడా పూర్తి చేయడం ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకావడం లేదని, కలిసికట్టుగా అందరూ పని చెయ్యాలని దిశనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి, చందా లక్ష్మీ ్మ నరసయ్య, నారం రాజశేఖర్, మిండ దుర్గారావు, తల్లాడ వెంకటేశ్వరరావు, సొమ్ల, నల్లపు చందర్రావు, కాటూరి నాగేంద్ర, నాగయ్య, రమణయ్య పాల్గొన్నారు.

## గుండె పోటు తో ఒకే గ్రామంలో ఇద్దరు మహిళలు మృతి.

*వెంకటాపూర్ (రామప్ప)వెంకటాపూర్*
మండల కేంద్రంలో శనివారం తెల్లవారు జామున ఇద్దరు మహిళలు గుండెపోటుతో మృతిచెందారు. మండల కేంద్రానికి చెందిన అన్నెబోయిన సరోజన (50) బానోత్ రమ (55)లు ఒకే రోజు ఇరువురు మహిళలు గుండె పోటుతో మృతిచెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఒకే గ్రామంలో ఇద్దరు మహిళలు మృతిచెందడంతో గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరై పార్థివ దేహాలను సందర్శించి నివాళులు అర్పించారు. మృతుల కుటుంబాలను బీఆర్ఎస్ పార్టీ నాయకులు సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు చంటి భద్రయ్య మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన అన్నారు. సందర్శించిన వారిలో గ్రామకమిటి అధ్యక్షులు నర్ర భద్రయ్య ,మాజీ మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ చంటి భద్రయ్య ,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు రామిండ్ల రాజేందర్ , మాజీ సర్పంచులు మెడబోయిన అశోక్ , సాధ యాదగిరి ,గడ్డమీది దేవేందర్ , ఎండీ రహిమొద్దిన్ మాజీ ఎంపీటీసీలు దగ్గు ప్రభాకర్ రావు , గాజుల శ్రీనివాస్ ,సీనియర్ నాయకులు ఆకుల రామయ్య , శెట్టి శ్రీధర్ , చిగురు దేవేందర్ , మంద రవి చిట్టిమల్ల ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల భవిష్యత్తు ఏంటి ?

**హైకోర్టు స్టేతో నిలిచిన ఎన్నికల ప్రక్రియ.**

*ఏన్కూరు,అక్టోబర్ 11, ప్రభాత వార్త*

:స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా పడడంతో రాష్ట్ర రాజకీయాలలో ప్రకంపనం మొదలైంది.ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న ఈ ఎన్నికలు చివరి నిమిషంలో ఆ గిపోవడంతో ప్రజల్లో..రాజకీయ వర్గాలలో నిరాశ నెలకొంది.ముఖ్యంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్న ప్రభుత్వం నిర్ణయం ఇప్పుడు చట్టపరమైన సవాళ్లను ఎదుర్కొంటోంది.ప్రభుత్వం జారీ చేసిన జీవో పై స్టే విధించడం ఎన్నికల ప్ర క్రియను నిలిపివేసింది.నామినేషన్ ప్రక్రియ మొదలైన తరువాత ఎన్నికలను నిలిపి వేయడంతో ఆ పరిణామం కొత్త చర్యకు దారి తీసింది.ప్రస్తుతం రెండు అవకాశాలు మాత్రమే కనిపిస్తున్నాయి.ప్రభుత్వ హైకోర్టు ఉత్తర్వులపై సుప్రీంకోర్టును ఆశ్రయి స్తుందా..లేక పాత రిజర్వేషన్ విధానములోనే కొత్త నోటిఫికేషన్లు జారీ చేస్తుందా..అ నే ప్రశ్నలపై అధికార వర్గాలను చర్చ సాగుతుంది.ఏ దారిని ఎంచుకున్న..ఎన్నికల నిర్వహణపై ప్రభావం పడటం ఖాయమని అధికారులు అంచనా వేస్తున్నారు.బీసీ రి జర్వేషన్ల పెంపు కోసం ప్రభుత్వం గత కొన్ని నెలలుగా నిరంతరంగా ప్రయత్నాలు చే సింది.మొదట అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం పొందింది.ఆ తర్వాత ఆ బిల్లు గవర్నర్ వద్ద ఆగిపోవడంతో ఆర్డినెన్స్ రూపంలో తిరిగి పంపించింది.కానీ ఆర్డినెన్స్ కూడా ఆమోదం పొందకపోవడంతో ప్రభుత్వం జీవో ద్వారా అమలుకు దారితీసింది. ఆ జీవో ఆధారంగానే ఎన్నికలు షెడ్యూల్ విడుదల చేయగా..అదే సమయంలో హై కోర్టు జోక్యం చేసుకొని స్టే విధించింది.దీంతో ప్రభుత్వం ఎన్నికల నిర్వహణపై సంక్లిష్ట దశలోకి ప్రవేశించింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కీలక సమావేశం జరగ నుందని సమాచారం.ఈ సమావేశంలో రెండు ప్రధాన అంశాలపై చర్చించనుంది.హై కోర్టు ఉత్తర్వుల పై సుప్రీంకోర్టులో అప్పీల్ చేయాలా.. లేక గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉన్న ఆర్డినెన్స్..రాష్ట్రపతి వద్ద ఉన్న బిల్లు ఆమోదం కోసం ప్రయత్నాలు చేయాలా.. అన్న దానిపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తుంది.అదే సమయంలో స్థానిక సంస్థలకు నిధులు విడుదల..అభివృద్ధి పనుల స్థిరత్వం వంటి అంశాలు కూ డా చర్చకు వచ్చే అవకాశముంది.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం సా మాజిక న్యాయ చర్చగా ప్రభుత్వం ప్రకటిస్తున్నప్పటికీ..రాజకీయంగా కూడా ఇది కీ లక నిర్ణయంగా మారింది.గ్రామీణ స్థాయిలో బీసీ నాయకత్వాన్ని బలోపేతం చేయ డం ద్వారా



కాంగ్రెస్ పునాదులను బలపరిచే ప్రయత్నమని విశ్లేషకులు అభిప్రాయప డుతున్నారు.అయితే హైకోర్టు స్టే తర్వాత ఈ అంశము రాజకీయ వాదనగా మారి పోయింది.ప్రతిపక్షాలు దీనిని ప్రభుత్వం వైఫల్యంగా చూపించే ప్రయత్నం చేస్తున్నా యి.గ్రామీణ ప్రాంతాలలో ఎన్నికల వాతావరణము మొదలైపోయింది. అభ్యర్థుల ఎంపికలు పూర్తయ్యాయి.ప్రచార సిద్ధతలు కొనసాగుతున్నాయి.కానీ ఎన్నికలు వా యిదా పడడంతో ప్రజల్లో నిరాశ భావం వ్యక్తం అవుతుంది.ఎప్పుడెప్పుడు ఎన్నికలు జరుగుతాయో? అన్న ఉత్కంఠలో నాయకులు..కార్యకర్తలు..ప్రజలు ఎదురుచూస్తు న్నారు.రాజ్యాంగపరమైన అడ్డంకులు ఉన్నప్పటికీ ప్రభుత్వం ఎన్నికల నిర్వహణకు కట్టుబడి ఉందని భావిస్తున్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కొనసాగించాలా.. లేక పాత విధానములోనే ఎన్నికలు జరపాలా అన్న అంశాలపై రాబోయే రోజుల్లో స్పష్టత రానుంది.ఏదేమైనా ఈ ఎన్నికలు కేవలం రాజకీయమే కాదు..రాష్ట్రంలో సామాజిక సమతుల్యతను నిర్ణయించే కీలక దశగా మారాయి.

# దైవ చింతనతో మానసిక ప్రశాంతత: ఎమ్మెల్యే

*ఏన్కూరు,అక్టోబర్ 11, ప్రభాత వార్త*

:దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని వైరా నియోజకవర్గ శాసన సభ్యు లు మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. మండల పరిధిలోని రేపల్లెవాడనాచారం గ్రామాల మధ్య ఉన్న వీరభద్రుడు స్వామి గుట్టపై వెలసిన శ్రీ అద్భుత శ్రీ వెంకటేశ్వర స్వామి శ్రీ పద్మావతి అమ్మవార్ల దేవాలయాలలో వైరా నియోజకవర్గ శాసన సభ్యు లు మాలోతు రాందాస్ నాయక్, కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ముందుగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసచార్యులు, ఆలయ ఈవో శేషయ్య..ఆలయ మర్యాదలతో మాలోతు రాందాస్ నాయక్ కుటుంబ స భ్యులకు పూర్ణకుంభం స్వాగతం పలికారు.శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ఎమ్మెల్యే.. కుటుంబ సమేతంగా అభిషేక కార్యక్రమంలో పాల్గొని ప్ర త్యేక పూజలు నిర్వహించా రు.అర్చకులు వేద మంత్రాల తో ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు ఎమ్మె ల్యే కుటుం బ సభ్యులకు అందజేశారు.మాలోతు రాందాస్ నాయక్,దంపతులకు ఆలయ అర్చ కులు,ఆలయ ఈవో శాలువాలతో సన్మానం సన్మానించారు.అదేవిధంగా శ్రీ పద్మావ తి అమ్మవార్లను దర్శనం చేసుకుని ప్రత్యేక పూజ కార్యక్రమంలో రామదాసు నాయ క్ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.ఆ లయ అర్చకులు శ్రీ వెంకటేశ్వర దంపతుల కు స్వామి..శ్రీ పద్మావతి అమ్మవార్ల విశి ష్టతను వివరించారు.ఈ సందర్భంగా మాలో తు రాందాస్ నాయక్ మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావనను పెంపొం దించుకోవాలన్నారు.నాచారం గ్రామానికి చెందిన బొబ్బిలి అనే కాంగ్రెస్ కార్యకర్త మొక్కును చెల్లించడానికి వచ్చినట్లు ఆయన తెలిపారు. శాసనసభ ఎన్నికలలో వై రా అసెంబ్లీ నియోజకవర్గం నుండి నేను విజ యం సాధించాలని మొక్కోవడం జరి గిందని..అతని కోరిక మేరకు ఈరోజు స్వామి వారికి మొక్కును చెల్లించడం జరిగిం దని ఆయన అన్నారు.ఖమ్మం జిల్లాలోని ప్రసిద్ధి గాంచిన దేవాలయాలలో మండల పరిధిలోని నాచారం గ్రామ ములోని అద్భుత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఉం దని..త్వరలో దేవాలయం కమిటీ ఏర్పాటు చే సి..దేవాలయము అభివృద్ధి కోసం కృ షి చేస్తానని ఆయన అన్నా రు.భక్తులు కోరిన కోర్కెలు తీర్చే దేవుడిగా పేరు ఉన్న శ్రీ అద్భుత వెంకటేశ్వర స్వా మి..శ్రీ పద్మావతి అమ్మవారు ఈ గుట్టపై వెలిశారని ఆయ న అన్నారు.ఆలయంలోని వెంకటేశ్వర స్వా మి వారి విగ్రహం 24 అడుగులతో శిలా రూపంలో ఉంటుంది అని..ఇక్కడ స్వామి వారి దర్శించుకోవడం వల్ల కష్టాలు తొలగి పోతాయని ఆయన అన్నారు.అనంతరం ప్రతి శనివారం జరిగే



కమ్మవారి సత్రంలో అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమ ము లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేంద ర్,మాలోత్ విఘ్నేష్, కాంగ్రెస్ నాయకులు గుత్తా వెంకటేశ్వరరా వు,ఏ బ్లాక్ అధ్యక్షులు వేముల కృష్ణ ప్రసాద్,వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోతు లచ్చిరాం నా యక్,మార్కెట్ డైరెక్టర్ బ గ్గు,వైస్ చైర్మన్ గంగులు,మండల మహిళా కాంగ్రెస్ అధ్య క్షురాలు కొప్పుల ప్రభావతి రెడ్డి,మేడ ధర్మారావు,వాసిరెడ్డి నాగేశ్వరరావు, దళపతి భువనేశ్వర్ రాజు,తాళ్లూరు నవీన్,నల్లమల శివకుమార్, గిద్దగిరి సత్యనారాయణ, నిమ్మల నాగేశ్వరరావు,మా లోతు నరసింహారావు, ఒక్కంతుల నాగార్జున,పూర్ణ కంటి మైసవ రావు,సాగర్,పం తగాని నరేష్,కట్టా సత్యనారా యణ,జాస్తి జనార్ధన్,తోట రాధాకృష్ణ,గాదె శేషయ్య, కుంటముక్కల వెంకటేశ్వరరావు,తోట ప్రసాద్,ఏరువ అని ల్, అజ్మీర సురేష్,గుర్రం రవి, సొందు, శంకర్, చిన్నస్వామి, ఎంట్రాతి సాయి,శ్రీను, కాంగ్రెస్ పార్టీ కార్య కర్తలు, ఆలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# మర్యాదపూర్వకంగా కాంగ్రెస్ నాయకులను కలిసిన ఎమ్మెల్యే

*వైరా అక్టోబర్ 11(ప్రభాత వార్త)*

జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, తో కలిసి ఏఐసిసి అబ్జర్వర్ మహేంద్రన్ ని మరియు పిసిసి కోఆర్డినేటర్స్ డాక్టర్ పి శ్రావణ్ కుమార్, శ్రీమతి రవళి రెడ్డి, రాజీవ్ రెడ్డి ను మర్యాదపూర్వకంగా కలిసిన వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్. వారి కుమారుడు మాలోత్ విఘ్నేష్ నాయక్ వారితో పాటు పిసిసి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ, వైరా నియోజకవర్గ ఖిబిఖిబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల కృష్ణ ప్రసాద్,



మరియు వైరా మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, కొణిజర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే నారాయణరావు, ఎన్కూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు స్వర్ణ నరేందర్, సింగరేణి మండల కాంగ్రెస్ అధ్యక్షులు తలారి చంద్ర ప్రకాష్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, మరియు యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు షేక్ జాన్ పాషా(గన్ను), సొసైటీ డైరెక్టర్ హీరా లాల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బానోత్ రామ్మూర్తి నాయక్, తెళ్ళూరి వీరయ్య, భద్రు నాయక్, షఫీ, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.




# రాజేశ్వరిని పరామర్శించిన ఎమ్మెల్యే రాందాస్

*ఏన్కూరు,అక్టోబర్ 11, ప్రభాతవార్త :*



మండల కేంద్రమైన ఏనుకూరులోని గ్రామీణ వైద్యులు గాయత్రి హాస్పిటల్ మేనేజ్మెం ట్ డాక్టర్ కొలిశెట్టి నరేష్..సతీమణి రాజేశ్వరి ఇటీవల కారు దిగుతుండగా కాలుజారి కింద పడేయడంతో కుడి కాలు ఫ్రాక్చర్ అయింది.ఈ విషయాన్ని తెలుసుకున్న వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ ప్రధాన సెంటర్ పక్కన ఉన్న గాయత్రి హాస్పిటల్ వద్ద ఆగి కొలిశెట్టి రాజేశ్వరిని ఆయన పరామర్శించారు.ముఖ్యంగా కొత్త మేడిపల్లి..రంగాపురం గ్రామాలలో ఉన్న గుత్తి కోయిలకు..ఏన్కూ రు కాలవకట్ట మీద ఉన్న జంగాల కాలనీ వాసులకు వైరల్ ఫీవర్ జ్వరాలు వచ్చిన ప్పుడు ఉచితంగా నరేష్ వైద్యం చేస్తున్నారని నా దృష్టికి వచ్చిందని..అలాగే మీ దంపతులు ఎంతో మందికి ఉచితంగా నిరుపేదలకి మరియు చదువుకోలేని ఇబ్బం దుల్లో ఉన్నవారికి..అంగవైకల్యంతో బాధపడుతున్న వారికి మీ గాయత్రి హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ నుంచి కూడా ఎంతో మందికి సహాయం చేస్తున్నారని మిమ్మల్ని హృదయ పూర్వకంగా అభినందిస్తున్నానని ఎమ్మెల్యే అన్నారు.ముఖ్యంగా కొత్త మేడిపల్లి గ్రామంలో ఉన్న గుత్తి కోయలకు ఉచితంగా పది సంవత్సరాల నుంచి వై ద్యం చేస్తున్న నరేష్ గ్రామీణ వైద్యుడిగా సేవలు అందించడం ఇది మన ఏన్కూరు మండలానికి గర్వకారణం అని ఎమ్మెల్యే మాలోతు రాందాస్ మనస్ఫూర్తిగా అభినం దించారు.ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన వడ్డెర సంక్షేమ సంఘం నేతలు

*కామేపల్లి,అక్టోబర్ 11 ప్రభాతవార్త :*



కామేపల్లి మండలం ముచ్చర్ల శ్రీ లక్ష్మీ ్మ ఫంక్షన్ హాల్ లో శనివారం సాతానిగూడెం వాస్తవ్యులు పేరపోగు కోటేశ్వరరావు ఉపేంద్ర కుమారి దంపతుల కుమారుడు హేమంత్ కుమార్ ప్రియాంక వివాహ మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగిం ది.అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా నాయకులు,మండల అధ్యక్షుడు రాయల వీరన్న,ఐ ఎన్ టి యు సి జిల్లా కార్యదర్శి బత్తుల రాంబాబు హాజరై నూ తన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం గ్రామ బాధ్యులు ఆర్.శ్రీను,మాజీ వార్డ్ మెంబర్ ఉప్పతల రాము తదితరులు పాల్గొన్నా రు.

# దామోదర్ రెడ్డి మృతి తీరని లోటు

*కామేపల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త:*



మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి చిత్రప టానికి మండల కాంగ్రెస్ నాయ కులు పూలమాలలు వేసి నివాళులర్పిం చారు.శనివారం తుంగ తుర్తిలో నిర్వహించిన దామోదర్ రెడ్డి దశదిన కార్యక్రమంలో రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, రామ్ రెడ్డి సర్వో త్తమ రెడ్డి,రామ్ రెడ్డి చరణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి, కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు, పండితాపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు,మాజీ ఎంపిటిసిలు రామ్ రెడ్డి జగన్నాథ రెడ్డి,నల్లమోతు లక్ష ్మయ్య హాజరై నివాళు లర్పించారు.ప్రజల మనిషి దామోదర్ రెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని పేర్కొన్నారు.వారి సేవలు ఎన్నటికీ మరువ లేమన్నారు. .ఈ కార్యక్రమంలో ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బావ్ సింగ్,తాళ్లగూడెం గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు పుచ్చకాయల అప్పారావు,పుచ్చకాయల ప్రభాకర్ రావు, పుచ్చకాయల గోపాలరావు,పుచ్చకాయల నాగేశ్వరావు,నల్లమోతు మురళి,ఆర్ఎం పిల సంఘం జిల్లా నాయకులు దార సుందర్ రావు పాల్గొని దామోదర్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించడం జరి గింది.

# విద్యతో పాటు.. క్రీడల్లో విద్యార్థులు రాణించాలి..

**- రెండు లక్షల విలువైన క్రికెట్ కిట్లు పంపిణీ చేసిన దాసరి మధుబాబు**

సత్తుపల్లి అక్టోబర్ 11 ప్రభాతవార్త :



చదువుతోపాటు విద్యార్థులు ఆటలపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని క్రీడాకారులుగా రాణించాలని గ్రామ అభివృద్ధి ప్రదాత,కాంగ్రెస్ పార్టీ మండల యువనేత దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) విద్యార్థులకు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని గంగారం గ్రామంలో దాసరి వీరారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం దాదాపు 50 మంది విద్యార్థులకు రెండు లక్షల రూపాయల విలువైన క్రికెట్ కిట్లను దాసరి మధుమోహన్ రెడ్డి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గంగారం



గ్రామంలో చదువుకునే పిల్లలు చదువుతోపాటు క్రీడల్లో కూడా ఆసక్తి చూపి రాణించాలని ఆయన ఆకాంక్షి ంచారు. క్రికెట్ ఆటంటే తనకు ఎంతో ఇష్టమని క్రికెట్ కిట్లు పంపిణీ చేసిన అనంతరం యువకులతో కొద్దిసేపు మధు బాబు క్రికెట్ ఆడి అందర్నీ ఆశ్చర్యపరిచారు. క్రీడలు ఆడటం వల్ల విద్యార్థుల్లో శరీరక దారుఢ్యం తో పాటు, మానసిక ఉల్లాసానికి క్రీడ లు ఎంతో దోహదపడతాయని ఈ సందర్భంగా విద్యార్థులకు మధుమోహన్ రెడ్డి సూచించారు. క్రికెట్ కిట్లు అందుకున్న విద్యార్థులు గ్రామ అభివృద్ధి ప్రదాత దాసరి మధుమోహన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోలగట్ల చెన్నకేశవరావు, యామాల ముత్యాలరావు, కావేటి అప్పారావు, బండారు మారేశ్వర్ రావు, భక్తుల నారాయణ, జల్లిపల్లి వాసుదేవరావు, కోటమర్తి జవహర్లాల్, బండారు రవి, చిమట వెంకటేశ్వరరావు, లేళ్ల నాగిరెడ్డి ,దేవుళ్ళ శ్రీనివాసరావు, కాలసాని నాగేశ్వరావు, యామాల మాధవ, గ్రామస్తులు హాజరైన వారిలో ఉన్నారు.

# కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ఎండ కట్టండి

**- నాలుగు లేబర్ కోడ్‌లు చేయాలి..**

**- చలమాల విఠల్ రావు**

**- 16న పెనుబల్లిలో కార్మిక ప్రదర్శన,మహాసభ**




పెనుబల్లి, అక్టోబర్ 11, ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 16 న పెనుబల్లి మండల కేంద్రం,వి.ఎం. బంజర పట్టణంలో సీఐటీయూ ఆద్వర్యంలో కార్మిక మహా ప్రదర్శన, సీఐటీయూ మండల మహాసభ నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కమిటి సభ్యులు చలమాల విఠల్ రావు మీడియాకు తెలిపారు. చీపి వెంకటేశ్వరరావు అధ్యక్షతన శనివారం పెనుబల్లి లోని చలమాల సూర్యనారాయణ భవనంలో జరిగిన సీఐటీయూ మండల కమిటి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న విఠల్ రావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికవర్గ సమస్యలను విస్మరించాయని, ,ఆందోళనలు నిర్వహించినా పట్టించుకున్న పాపాన పోవడం లేదని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కార్మిక వర్గ అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో చిట్టిమోదు కృష్ణయ్య, చందు, క్రాంతి, కొప్పుల కృష్ణ, వంగా కృష్ణ, శాంత కుమారి, రవీంద్ర, తాండ్ర రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆపరేటర్ గుమ్మడిని పరామర్శించిన ఐఎన్టియుసి బృందం..

సత్తుపల్లి అక్టోబర్ 11 ప్రభాతవార్త:



సత్తుపల్లి జేవీఆర్ ఓపెన్ కాస్ట్ లో ఈపీ ఆపరేటర్ గుమ్మడి వెంకటేశ్వర్లు విధులు నిర్వహిస్తూ ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాద్ బంజారాహిల్స్ కేర్ హాస్పటల్లో చికిత్స పొంది ఇంటి వద్ద ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందిన విషయం తెలుసుకున్న కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఐఎన్టీయూసీ బృందం సత్తుపల్లి లోని తన స్వగృహంలో శనివారం కలసి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని వారిని పరామర్శించారు. వెంకటేశ్వర్లు త్వరగా ఆరోగ్యంగా కోలుకోవాలని వారు ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్, నాగ ప్రకాష్, సీతారామరాజు, ఫిట్ సెక్రటరీలు రామారావు,



బాలాజీ, నాగేశ్వరరావు నాయకులు పోశం శ్రీనివాస్, మల్లారపు కొమరయ్య, కోటి, రఫీ, రషీద్, పొట్టి కిరణ్, రాజశేఖర్, సీతారామరాజు, రాంబాబు, రత్నకుమార్, తిరుమలరావు, నరేందర్, సందీప్, మురళి, సదానందం, మున్వర్ ఖాన్ ఇతర ముఖ్య నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.వధూవరులను ఆశీర్వదించిన ఐఎన్టీయూసీ బృందం....సత్తుపల్లి సింగరేణి జే.వి.ఆర్ ఓసి లో విధులు నిర్వహించే కోనం వెంకటేశ్వర్లు కుమార్తె వివాహ మహోత్సవ వేడుకకు శనివారం కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఐఎన్టీయూసీ బృందం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నూతన దంపతులు దాంపత్య జీవితం సుఖ సంతోషాలతో ఆనందంగా, ఆరోగ్యంగా జీవన ప్రయాణం సాగాలని బృందం ఆకాంక్షి ంచి ప్రత్యేక శుభాకాంక్షలు అందించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు క్రాంతి కుమార్ , నాగ ప్రకాష్, పోచం శ్రీనివాస్, సీతారామరాజు, కాసర్ల సమ్మయ్య, రామారావు, బాలాజీ, నాగేశ్వరరావు, కోటి, రఫీ, మురళి, రషీద్, కల్వాల శ్రీనివాస్ , శ్రీనివాసరావు, నాగేందర్, లక్ష్మణ్, హరికుమార్, మోసిన్,

# పౌష్టికాహార వారోత్సవాలు

**అశ్వాపురం, ప్రభాతవార్త, అక్టోబర్ 11:** మల్లెల మడుగు సెక్టార్ పరిధి లో వెంకటాపురం గ్రామ పంచాయతీ పాలవాగు అంగన్వాడీ కేంద్రం లో పౌష్టికాహార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ లెవెల్ లోని బాలింతలకు పోషకాహారం తీసుకోవాలని ,ఆహారంలో నూనె, పంచదార,ఉప్పు వినియోగాన్ని తగ్గించాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి గర్భిణీస్త్రీలు,బాలింతలు ఎఎన్ఎం లు,ఆశా కార్యకర్తలు,అంగన్వాడీ టీచర్ లు శ్రీలత, రజిత,కళావతి,పద్మ పాల్గొన్నారు.



# సత్తుపల్లి వార్త



## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన మట్టా దయానంద్

పెనుబల్లి, అక్టోబర్ 11, ప్రభాతవార్త:



రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ శనివారం పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. పెనుబల్లి గ్రామం లో వంగా శేషయ్య దశదిన కర్మ కార్యక్రమం లో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే పెనుబల్లి గ్రామంలో నాగుల అభినవ్ బాబు ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే పెనుబల్లి గ్రామంలో బలగాని సావిత్రి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వర రావు, అధికార ప్రతినిధి పొట్లపల్లి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు టేకులపల్లి శ్రీనివాస్ రెడ్డి, సీతారాములు, చిన్న స్వామి, బొర్రా కోటేశ్వరరావు, దాము, కిరణ్, రాధాకృష్ణ, పెనుబల్లి మండలం, పెనుబల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు, మహిళా, యూత్, ప్రజలు, పాల్గొన్నారు. .

## రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులు

కల్లూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త:

ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుమూలల నుండి 19 సంవత్సరాల లోపు బాల బాలికలు బాలురు 130 మంది, బాలికలు 90 మంది మొత్తము కలిపి 220 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. అత్యంత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను 15 మంది బాలురను 15 మంది బాలికలను ఎంపిక చేయటం జరిగింది. ఇక్కడ ఎంపిక చేయబడిన టువంటి క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలలో తెలంగాణ అండర్ 19 ఇయర్స్ పోటీల్లో పాల్గొంటారని నిర్వహణ కార్యదర్శి బోడా భీమా, పసుపులేటి వీర రాఘవయ్య. అండర్ 19 ఇయర్స్ సెక్రటరీ మూసా కలీం తెలిపారు. ఈ పోటీలను విజయవంతం చేయటానికి జాతీయస్థాయి కోకో న్యాయ నిర్ణేతలు ఎస్ రామారావు. పి పవన్ కుమార్. ఏ కృష్ణ .ఎస్ ప్రసాద్, వ్యాయామ దర్శకులు సైదులు, సమ్మయ్య , .కైసర్ పద్మావతి, కళాశాలల పాఠశాలల నలుమూలల నుండి పాల్గొన్నారు. ఇక్కడకు వచ్చినటువంటి 220 మంది క్రీడాకారులు న్యాయ నిర్ణీతలుగా వచ్చిన ఒక 30 మంది మొత్తం 250 మందికి లైన్స్ క్లబ్ కల్లూరు చలవాది నగేష్ వారి సహచర బృందం అలాగే మధిర వాస్తవ్యులు మాధవరపు నాగేశ్వరరావు వచ్చిన క్రీడాకారులకు భోజన వసతి ఏర్పాటు చేయడం జరిగినది. స్టేడియం కోచ్ తలప రెడ్డి గౌతమ్ శ్రీనివాస్ గోపాల్ రావు నాగబాబు రిజిస్ట్రేషన్ కమిటీ సభ్యులుగా చావా శ్రీనివాస్ అబ్దుల్ రహీం, మామిడాల వెంకటేశ్వరరావు, వెంకటయ్య పాల్గొని ఈ క్రీడలను విజయవంతం చేయటంలో వారి యొక్క సహకారాలు అందించడం జరిగింది.



# రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగలేకపోయినా, అభివృద్ధి పై తగ్గేది లేదు

**రాష్ట్రంలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లకు రూ.22,500 కోట్లు మంజూరు**

**రాష్ట్ర రెవెన్యూ, గృహానిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి**

*నేలకొండపల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త:*

రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగలేకపోయినా, అభివృద్ధి, సంక్షేమ పధకాల అమలు పట్ల తగ్గేది లేదని రాష్ట్ర రెవెన్యూ, గృహానిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. శనివారం ముజ్జుగూడెం గ్రామం నందు గువ్వలగూడెం టూ ముజ్జుగూడెం వరకు రూ.2.60 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు, పైనంపల్లి గ్రామంలో రూ.15 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్ల పనులకు ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగలేదని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం పట్ల వెనక్కి తగ్గటం లేదని అన్నారు. ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ అనేక సంక్షేమ పథకాలు అమలు చేసున్నట్టు ఆయన చెప్పారు. ఉచిత విద్యుత్, రూ.500 లకు.గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు. 25 లక్షల మంది రైతులకు, రూ.2 లక్షల వరకు రుణమాఫీ కింద రూ.21 వేల కోట్లు ప్రభుత్వం ఏర్పడ్డ 9 నెలలోనే అందించామన్నారు. రైతు భరోసా సహాయం రూ.12 వేలకు పెంచినట్లు చెప్పారు. ఒకేసారి 9 రోజులలో రూ.9 వేల కోట్లు రైతుల ఖాతాలో జమ చేసినట్లు చెప్పారు. 11 లక్షల నూతన రేషన్ కార్డులు జారీ చేసినట్లు చెప్పారు. పాత రేషన్ కార్డులలో 17 లక్షల కొత్త పేర్లు నమోదు వంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. సన్న ధాన్యం మద్దతు ధరతో పాటు బోనస్ కూడ మొదటి విడత అందిచినట్లు ఆయన చెప్పారు రాష్ట్రంలో రూ.22.500 వేల కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు చెప్పారు. రాబోయే మూడేళ్లలో అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను అందిస్తామని అన్నారు. ప్రతీ సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఖాతాలో నగదు జమ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. పేదల పక్షపాతి ఇందిరమ్మ ప్రభుత్వంను ప్రజలు ఆదరించి ప్రభుత్వంకు వెన్నంటి ఉండాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, స్పెషల్ ఆఫీసర్ రమేష్, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య, కొడాలి గోవిందరావు, బొడ్డు బొందయ్య, రాయపూడి నవీన్, వంగవీటి నాగేశ్వరరావు, లక్కం ఏడుకొండలు, మైసా శంకర్, మామిడి వెంకన్న, జెరిపోతుల సత్యనారాయణ, మేళ్లచెరువు నాగేశ్వరరావు, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజని, కడియాల శ్రీనివాసరావు, గుండా బ్రహ్మం, వాసంశెట్టి వెంకటేష్, కడియాల నరేష్, గూడవల్లి రాంబ్రహ్మం, వేగినాటి లక్షీ ్మ నరసయ్య, కొమ్మూరి నరేష్, మీసా నాగేశ్వరరావు, పులిమి వీరారెడ్డి, ఆరెకట్ల గురవయ్య, గుడిబోయిన వెంకటేశ్వర్లు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పేదల పక్షపాతి ప్రజా ప్రభుత్వం.

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**తిరుమలాయపాలెం మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**

*తిరుమలాయపాలెం, అక్టోబర్11(ప్రభాత వార్త)*

పేదల పక్షపాతి, పేదవాడికి అండగా, పేదవాడి కోసం పనిచేసే ప్రభుత్వమే మన ఇందిరమ్మ ప్రభుత్వమని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.శనివారం తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి మంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. పాతర్లపాడు గ్రామంలో పాతర్లపాడు నుండి లకావత్ తండా వరకు రూ. 1.32 కోట్ల అంచనా వ్యయంతో బీటీ రోడ్డు, జోగులపాడు గ్రామంలో జోగులపాడు నుండి తిలావత్ తండా వరకు రూ. 90 లక్షల అంచనా వ్యయంతో బీటీ రోడ్డు, రూ.10 లక్షల అంచనా వ్యయంతో అంతర్గత సీసీ రోడ్లు, జల్లెపల్లి గ్రామంలో రూ. 30 లక్షల అంచనా వ్యయంతో అంతర్గత సిసి రోడ్లు, హైదర్ సాయిపేట గ్రామంలో రూ. 10 లక్షల అంచనా వ్యయంతో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలులో వెనక్కి తగ్గడం లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, పీఆర్ ఇఇ మహేష్ బాబు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం..

*కూసుమంచి, అక్టోబర్ 11 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలంలోని పలు గ్రామాలలో ఆదివారం (నేడు) విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని కూసుమంచి ఏఈ అశోక్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. గట్టుసింగారం సబ్ స్టేషన్ పరిధిలోని గట్టుసింగారం, మల్లేపల్లి, గన్యాతండా గ్రామాలలో ఇంటి అవసరాలు, వ్యవసాయ వినియోగ లైన్ల మరమ్మతుల కారణంగా సరఫరా అంతరాయం ఉంటుందని తెలిపారు. వినియోగదారులు, రైతులు సిబ్బందికి సహకరించాలని ఏఈ కోరారు.



## రామా శ్రీనును పరామర్శించిన మంత్రి పొంగులేటి..

*కూసుమంచి, అక్టోబర్ 11 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలంలోని పలు గ్రామాలలో రాష్ట్రరెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా కొన్ని ప్రైవేటు కార్యక్రమాలలో పాల్గొన్నారు. మునిగేపల్లి గ్రామంలోని కాంగ్రెస్ నాయకుడు రామా శ్రీను తల్లి ఇటీవల కాలంలో మరణించగా మంత్రి శనివారం రామా శ్రీనును పరామర్శించారు. ఈ సందర్భంగా ముందుగా మంత్రి పొంగులేటి రామా కళావతి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ భగవంతుడు ఇలాంటి సందర్భంలో బాధిత కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. శ్రీను కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఈశ్వరమాధారం గ్రామంలో మరో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రివెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## ఎక్సైజ్ ఎస్సైగా ఉద్యోగం సాధించిన నాగ అమృతను అభినందిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

*నేలకొండపల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త:*

ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్2 ఫలితాల్లో నేలకొండపల్లి గ్రామంకు చెందిన దగ్గుల అంజిరెడ్డి కుమార్తె నాగ అమృత ఎక్సైజ్ ఎస్సై గా ఉద్యోగం సాధించింది. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం దగ్గుల రామాంజరెడ్డి గృహంకు వెళ్లి ఎక్స్ ఎస్సైగా ఉద్యోగం సాధించిన విద్యార్థిని నాగ అమృతను ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, నెల్లూరు భద్రయ్య, బొడ్డు బొందయ్య, రాయపూడి నవీన్, లక్కం ఏడుకొండలు, మైసా శంకర్ , మామిడి వెంకన్న, వంగవీటి నాగేశ్వరరావు, గూడవల్లి రామబ్రహ్మం, గుండా బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు



## పాత కక్షల నేపంతో నాటుకోళ్లను చంపారని పోలీస్ స్టేషన్ లో పిర్యాదు.!

*తిరుమలాయపాలెం, అక్టోబర్ 11(ప్రభాత వార్త)*

పాత కక్షలను మనసులో పెట్టుకొని నాటుకోళ్లపై విషప్రయోగం చేసిన సంఘటన తిరుమలాయపాలెం మండల పరిధిలో చోటు చేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని బంధంపల్లి!!!గ్రామానికి చెందిన కోడి రామకృష్ణ అనే వ్యక్తి పెంచుకుంటున్న నాటు కోళ్లు శుక్రవారం సాయంత్రం ఇంటికి చేరుకోకపోవడంతో, ఉదయాన్నే పెరుగు మల్లయ్య పొలంలో చూడగా 24 కోళ్ళు చనిపోయి ఉన్నాయని రామకృష్ణ తెలిపారు. గతంలో కోడి రామకృష్ణ, పెరుగు మల్లయ్య ఇద్దరికి ఇంటిదారి విషయంలో గొడవజరగగా అది మనసులో పెట్టుకొని పెంచుకుంటున్న నాటు కోళ్ల పై పెరుగు మల్లయ్య భార్య లక్షీ ్మ వారి ఇద్దరు కుమారులు మహేష్,నరేష్ అను ముగ్గురు కలిసి శుక్రవారం బియ్యం,టమాటలో విషయాన్ని కలిపి పొలంలో కుప్పలు కుప్పలుగా పెట్టడంతో దాదాపు 24 కోళ్ల వరకు మృత్యువాత పడ్డాయని రామకృష్ణ తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో వారిపై పిర్యాదు చేసినట్టు ఆయన తెలిపారు.



# అటవీశాఖ నిఘా నీడలో..!? రంపాల మోత

**గుండెపుడి బీట్ కాకర్ల ప్రాంతంలో... నేలకొరుగుతున్న ఎన్నో ఏళ్ల నాటి చెట్లు**

**లారీల్లో హైదరాబాద్‌కు అక్రమంగా తరలుతున్న కలప**





కలప దొంగలు

**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 11:** అడవిలోకి అడుగు పెట్టాలంటే..అటవీశాఖ పేరు చెబితేనే ఒకప్పుడు దొంగలు భయపడేవారు. అనుమతి లేకుండా అడవిలోకి ప్రవేశించే వారికి ఆ శాఖ ఒకప్పుడు వణుకు పుట్టించేది. నిన్న మొన్నటిదాకా ఏ చెట్టు నరకాలన్నా సామాన్య జనం సైతం భయపడేవారు. ఇళ్లలో, పొలాల్లో పెంచుకున్న కొన్ని జాతుల చెట్లను సైతం నరకాలంటే అధికారుల అనుమతులు కచ్చితంగా తీసుకోవాల్సిందే. ప్రజల కనీస అవసరాల కోసం కలప అవసరం ఉంటే అడవిలోకి గొడ్డలి చేతపట్టుకుని వెళ్లాలంటేనే భయపడేవారు. ఒకవేళ అడవిలోకి వెళితే పట్టుకొని చేతిలోని గొడ్డళ్ళను సైతం స్వాధీనం చేసుకునేవారు. కట్టెల కోసం వెళ్లిన ఎడ్ల బండ్లను ఆఫీసుకు తరలించి కేసులు కూడా పెట్టేవారు. పెద్ద మొత్తంలో జరిమానాలు వేసేవారు. అటవీశాఖ నిబంధనలు అంత కఠినంగా ఉండేవి. ఈ దశలోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అడవుల సంరక్షణ, అభివృద్ధి కోసం నిబంధనలు మరింత జటిలంగా మారాయి. అటవీశాఖ యంత్రాంగం నిరంతరం అడవిని కంటికి రెప్పలా కాపాడుతుంది. ఏమైందో ఏమో కానీ ఇటీవల కొంతకాలంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం, జూలూరుపాడు అటవీశాఖ రేంజ్ పరిధిలోని అటవీ ప్రాంతాల్లో ఎన్నో ఏళ్ల నాటి చెట్లు నేలకొరుగుతున్నాయి. కలప దొంగలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. మానవాళికి ప్రకృతి వరప్రసాదమైన పచ్చని చెట్లు రంపాల కారణంగా నేలకొరుగుతున్నాయి. గ్రామాల్లో కలప అక్రమ వ్యాపారానికి కొంతమంది ముఠాలుగా తయారయ్యారు. పచ్చని ప్రశాంతంగా ఉండే అటవీ ప్రాంతం నేడు రంపాల మోతతో మోగిపోతుంది. ఇప్పుడు ఏ చెట్టును కూడా దొంగలు వదలడం లేదు. కొద్దిరోజుల నుంచి గుండెపుడి బీట్ కాకర్ల అటవీ ప్రాంతంలో రంపాలు మోత మోగిస్తున్నాయి. తుమ్మ, చింత, నర్లేగి, నెమలి, వేప, బ్రహ్మేడి, మామిడి వంటి మారుజాతి చెట్లను సైతం రంపాలతో ముక్కలు చేస్తున్నారు. చివరకు కలపను కూడా అక్కడే లారీల్లో లోడ్ చేస్తున్నారు. ఈ అక్రమ వ్యాపారాన్ని సక్రమంగా చేసుకునేందుకు కొత్త ఆలోచనకు తెర తీశారు. సుబాబుల్, జామాయిల్ కలపను రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నారు.

లారీల కింది భాగంలో ఖరీదైన కలపను ఉంచి, పైన జామాయిల్ కలపతో లోడు చేస్తున్నారు. ఇక్కడి నుంచి హైదరాబాద్ ప్రాంతానికి అక్రమంగా లారీల్లో కలపను తరలిస్తున్నారు. ఇంత జరుగుతున్నా అటవీశాఖ యంత్రాంగం చూసినా చూడనట్లుగా వ్యవహరిస్తోంది. పైగా మండల కేంద్రంలో అటవీ రేంజ్ కార్యాలయం కూడా ఉంది. రేంజర్ తో పాటు, సెక్షన్ ఆఫీసర్లు, బీట్ ఆఫీసర్లు కూడా ఈ ప్రాంతంలో నిత్యం తిరుగుతుంటారు.

అప్పుడప్పుడు మొక్కుబడిగా జరిమానాలు విధించడం, కేసులు పెట్టడం చేస్తున్నారు. అంతేగాని కలప దందాను నియంత్రించడంలో నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అడవులను కంటికి రెప్పలా కాపాడాల్సిన అటవీ శాఖ అధికారులు కొందరు అక్రమ సంపాదన కోసం అక్రమార్కులతో కుమ్మక్కయ్యారనే విమర్శలు చర్చనీయాంశంగా మారాయి.

ఈ ప్రాంతంలో ఇష్టారాజ్యంగా జరుగుతున్న కలప మాఫియా, కలప ఆక్రమం నియంత్రణ కోసం అటవీశాఖ ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి, తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## ఫలించిన ఎమ్మెల్యే కూనంనేని కృషి

**పట్టణ ప్రధాన రహదారులకు మహర్దశ...**

**సింగరేణి నిధులు రూ.2.80కోట్లతో పనులు పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలి**

**కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని**

**కొత్తగూడెం, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** నియోజకవర్గ కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో గతపాలకుల నిర్లక్ష్యానికి గురైన ప్రధాన రహదారులను పునర్నిర్మించాలని, మరమత్తులు చేయాలని స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు చేసిన కృషి ఎట్టకేలకు ఫలించింది. సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంతో పలుమార్లు సమావేశమై రహదారుల సమస్యను వివరించడంతో పునర్నిర్మించాలని, మరమత్తులు చేపట్టేందుకు సింగరేణి యాజమాన్యం సుముఖత వ్యక్తం చేసింది. ఈ మేరకు శనివారం పోస్టాఫీసురోడ్డు, సింగరేణి హాస్పిటల్ రోడ్డు, బస్టాండుత్రిమాత టెంపుల్ రోడ్లను సింగరేణి, మున్సిపల్, విద్యుత్, భగీరథ శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే కూనంనేని పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పోస్టాఫీసు సెంటర్ నుంచి హేమచంద్రాపురం వరకు, సింగరేణి ప్రధాన కార్యాలయం నుంచి సింగరేణి ప్రధాన ఆస్పత్రి, అదేవిధంగా సింగరేణి మెయిన్ స్టోర్స్ వరకు మూడు రోడ్లను యుద్ధ ప్రాతిపదికనే పునర్నిర్మాణ పనులు చేపట్టబోతున్నట్లు తెలిపారు. ఈ మూడు రోడ్ల నిర్మాణంకోసం సంస్థ ద్వారా రూ.2.80కోట్లు మంజూరయ్యాయని, పనులను కొద్దిరోజుల్లోనే పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని కూనంనేని తెలిపారు. రెండో దఫాగా బస్టాండు సెంటరు నుంచి త్రిమాత టెంపుల్ వరకు రోడ్డు పునర్నిర్మాణం, రోడ్డు వెడల్పు, బస్టాండు గేట్ సెంటర్లలో హైమాస్ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. సంస్థ ద్వారా నిధులు రాబట్టేందుకు నాలుగు నెలలుగా కృషి జరుగుతోందని, యాజమాన్యంపై వత్తిడి తెచ్చిన ఫలితంగా నిధులు మంజూరయ్యాయని తెలిపారు. రోడ్ల పరిశీలనలో కూనంనేని వెంట జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, నగర కమిషనర్ సుజాత, సింగరేణి, ట్రాన్స్కో, మిషన్ భగీరథ అధికారులు సూర్యనారాయణ, రాజేంద్రప్రసాద్, సాంబశివరావు, రంగస్వామి, సాయి, ఏఐటీయూసీ, సిపిఐ నాయకులు వంగ వెంకట్, రత్నకుమారి, ధర్మరాజు, ముడెత్తుల శ్రీనివాస్, నిర్మల, భాగ్యలక్ష్మి ్మ, అమీర్ తదితరులు ఉన్నారు.

# అభివృద్ధి పై తగ్గేది లేదు

**రాష్ట్రంలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లకు రూ.22,500 కోట్లు మంజూరు**

**రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**నేలకొండపల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆర్ధిక పరిస్థితి బాగలేకపోయినా, అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు పట్ల తగ్గేది లేదని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. శనివారం ముజ్జుగూడెం గ్రామం నందు గువ్వలగూడెం టూ ముజ్జుగూడెం వరకు రూ.2.60 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు, పైనంపల్లి గ్రామంలో రూ.15 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్ల పనులకు ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటికి రాష్ట్ర ఆర్ధిక పరిస్థితి బాగలేదని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం పట్ల వెనక్కి తగ్గటం లేదని అన్నారు. ఆర్ధిక పరిస్థితిని బాగు చేస్తూ అనేక సంక్షేమ పథకాలు అమలు చేసున్నట్టు ఆయన చెప్పారు. ఉచిత విద్యుత్, రూ.500 లకు.గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు. 25 లక్షల మంది రైతులకు, రూ.2 లక్షల వరకు రుణమాఫీ కింద రూ.21 వేల కోట్లు ప్రభుత్వం ఏర్పడ్డ 9 నెలలోనే అందించామన్నారు. రైతు భరోసా సహాయం రూ.12 వేలకు పెంచినట్లు చెప్పారు. ఒకేసారి 9 రోజులలో రూ.9 వేల కోట్లు రైతుల ఖాతాలో జమ చేసినట్లు చెప్పారు. 11 లక్షల నూతన రేషన్ కార్డులు జారీ చేసినట్లు చెప్పారు. పాత రేషన్ కార్డులలో 17 లక్షల కొత్త పేర్లు నమోదు వంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. సన్న ధాన్యం మద్దతు ధరతో పాటు బోనస్ కూడ మొదటి విడత అందిచినట్లు ఆయన చెప్పారు రాష్ట్రంలో రూ.22.500 వేల కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు చెప్పారు. రాబోయే మూడేళ్లలో అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను అందిస్తామని అన్నారు. ప్రతీ సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు ఖాతాలో నగదు జమ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. పేదల పక్షపాతి ఇందిరమ్మ ప్రభుత్వంను ప్రజలు ఆదరించి ప్రభుత్వంకు వెన్నంటి ఉండాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, స్పెషల్ ఆఫీసర్ రమేష్, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య, కొడాలి గోవిందరావు, బొడ్డు బొందయ్య, రాయపూడి నవీన్, వంగవీటి నాగేశ్వరరావు, లక్కం ఏడుకొండలు, మైసా శంకర్, మామిడి వెంకన్న, జెరిపోతుల సత్యనారాయణ, మేళ్లచెరువు నాగేశ్వరరావు, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజని, కడియాల శ్రీనివాసరావు, గుండా బ్రహ్మం, వాసంశెట్టి వెంకటేష్, కడియాల నరేష్, గూడవల్లి రాంబ్రహ్మం, వేగినాటి లక్షీ ్మ నరసయ్య, కొమ్మూరి నరేష్, మీసా నాగేశ్వరరావు, పులిమి వీరారెడ్డి, ఆరెకట్ల గురవయ్య, గుడిబోయిన వెంకటేశ్వర్లు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గా మల్లేశ్వర ఆలయకమిటీలో తెలంగాణకు స్థానం



**ఖమ్మం అర్బన్ అక్టోబర్ 11 (ప్రభాతవార్త)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలంగాణ రాష్ట్రం లోని తెలుగుదేశం పార్టీ నుండి విజయవాడ దుర్గ మల్లేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త మండలిలో స్థానం కల్పించారు. శనివారంవిజయవాడ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులుగా తెలం గాణ నుండి ఐటీడీపీ రాష్ట్ర అధ్యక్షులు తాళికోట హరికృష్ణ ప్రమాణ స్వీకా రం చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ కూరపాటి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు గుత్తా సీతయ్య,పార్లమెంట్ అడ హక్కు కమిటీ సభ్యులు వడ్డె. విజయ్ తదితరులు పాల్గొని శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా కూరపాటి మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలంగాణ నుంచి ఆంధ్రాలో ఉన్న ప్రముఖ దేవాలయాలకు బోర్డు సభ్యులుగా నియమించిన అందుకు చంద్రబాబు నాయుడుకి,నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే కాలంలో తెలంగాణలో కూడా కూటమి ప్రభుత్వం బలపడుతుందని అన్నారు. అతి త్వరలో తెలంగాణ రాష్ట్ర ముఖ్య నాయకులు చంద్రబాబు నాయుడు తో సమావేశం ఉంటుందని ఆ సమావేశంలో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవం గురించి చర్చిస్తామని అన్నారు.